www.jananinadam.com

Follow :

జననినాదం

ప్రతి అక్షరం - సామాన్యుడి అయుధం

తెలుగు దినపత్రిక

శనివారం 31 -10 - 2026

సంపుటి : 2 సంచిక : 173

ఆసిఫాబాద్ Asifabad

హైదరాబాద్ Hyderabad

ఎడిటర్ : జాధవ్ రోహిదాష్

Editor: JADAV ROHIDAS

పేజీలు : 06

వెల: రూ.2.00

Simultaneously published from
, Asifabad, Karimnagar, Adilabad ,
www.jananinadam.com



2వ పేజీలో...

ఉక్రెయిన్‌పై రష్యా భీకర దాడులు

రైల్వే స్టేషన్‌లో మారణహోమం

- నిప్రో రైల్వే స్టేషన్‌పై రష్యా జెట్-పవర్డ్ డ్రోన్‌తో దాడి
- 14 మంది మృతి, మరో 14 మందికి తీవ్ర గాయాలు
- ఉక్రెయిన్ వ్యాప్తంగా దాడుల్లో 20కి పైగా పౌరుల మృతి
- పౌరులనే లక్ష్యంగా చేసుకున్నారంటూ జెలెన్‌స్కీ ఆవేదన
- రష్యాపై కఠిన ఆంక్షలు విధించాలని అంతర్జాతీయ సమాజానికి పిలుపు

ఢిల్లీ,: ఉక్రెయిన్‌పై రష్యా మరోసారి విరుచుకుపడింది. గురువారం ఉదయం నిప్రో నగరంలోని ప్రధాన రైల్వే స్టేషన్‌పై జెట్-పవర్డ్ డ్రోన్‌తో భీకర దాడికి పాల్పడింది. రద్దీగా ఉండే ప్లాట్‌ఫామ్‌ను లక్ష్యంగా చేసుకున్న ఈ దాడిలో కనీసం 14 మంది పౌరులు ప్రాణాలు కోల్పోగా, మరో 14 మంది తీవ్రంగా గాయపడ్డారు. దేశవ్యాప్తంగా జరిగిన పలు దాడుల్లో మొత్తం మృతుల సంఖ్య 20 దాటింది. స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 11 గంటల సమయంలో ఈ దుర్ఘటన జరిగింది. జపోరిజియా వెళ్లే ప్యాసింజర్ రైలు, మరో కమ్యూటర్ రైలు ప్లాట్‌ఫామ్‌పై ఉన్నప్పుడు ఈ దాడి చోటుచేసుకుంది. దాడికి ముందు హెచ్చరికలు జారీ చేసినప్పటికీ, చాలామంది పౌరులు అక్కడే ఉండటంతో ప్రాణనష్టం భారీగా జరిగింది. నిప్రోపెట్రోవ్స్క్ ప్రాంతంపైకి రష్యా ప్రయోగించిన నాలుగు డ్రోన్లలో మూడింటిని ఉక్రెయిన్ గగనతల రక్షణ వ్యవస్థలు కూల్చివేయగా, ఒకటి రైల్వే స్టేషన్‌ను తాకిందని అధికారులు తెలిపారు.



రూ.50వేల కోట్ల విలువైన..

భూములు కాజేసే కుట్ర

గత ప్రభుత్వంపై రేవంత్ ఫైర్

2వ పేజీలో...

ఢిల్లీ, అక్టోబర్ 30: మియాపూర్ భూముల విషయంలో తెలంగాణ ప్రభుత్వానికి అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈరోజు(శుక్రవారం) మీడియాతో మాట్లాడుతూ.. రూ.50వేల కోట్ల విలువైన భూములు కాజేయాలని చూశారని ఆరోపించారు. మియాపూర్ భూముల వివాదాన్ని గత ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. కేసీఆర్, ఆయన అనుచరులు కలిసి భూములు కొల్లగొట్టే ప్రయత్నం చేశారన్నారు. మియాపూర్‌లో 550 ఎకరాల ప్రభుత్వ భూమిని కొందరు ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించాలని చూశారని ఆరోపణలు గుప్పించారు.సుప్రీంలో బలమైన వాదన లు వినిపించి భూములను కాపాడామన్నారు. సుప్రీం తీర్పు రాగానే భూములను స్వాధీనం చేసుకోవాలని అధికారులను ఆదేశించామని చెప్పారు.



2

సీఈసీపై ఇండియా కూటమి సమరం

నేడు 'జన మహాభియోగ్'

ఢిల్లీ, అక్టోబర్ 30: కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌పై ఇండియా కూటమి నేడు వినూత్న రీతిలో నిరసన కార్యక్రమానికి సిద్ధమైంది. 'మాక్ పార్లమెంట్'గా తొలుత ప్రచారంలోకి వచ్చిన ఈ కార్యక్రమానికి తాజాగా 'జన మహాభియోగ్' గా పేరు మార్చారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నివాసంలో మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 7.30 గంటల వరకు ఈ కార్యక్రమం జరగనుంది. లోక్‌సభ మాజీ స్పీకర్ మీరా కుమార్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో ఎన్నికల సంఘం పనితీరు, ఓటర్ల జాబితాల



అమెరికన్ల ఉద్యోగాలు విదేశీయులకు ఇస్తే ఊరుకోం

- విదేశీ కార్మికుల నియామకంలో వీసా మోసాలపై చర్యలు తీసుకుంటామన్న వాన్స్
- అమెరికన్లను తొలగించి విదేశీయులను నియమించే కంపెనీలను లక్ష్యంగా చేసుకున్నామని వెల్లడి
- తయారీ రంగంలో 670 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వచ్చినట్లు ప్రకటన
- ఓడరేవులు, చమురు శుద్ధి కేంద్రాలు, కర్మాగారాల విస్తరణతో స్థానికంగా ఉద్యోగాలు పెరుగుతాయని ఆశాభావం
- యువతకు ఇళ్లు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టామని వెల్లడి

2వ పేజీలో...

నవంబర్ 30న ఏపీ, తెలంగాణ..

ఓటర్ల తుది జాబితా

మళ్లీ మారిన షెడ్యూల్



- ఏపీ, తెలంగాణలో మళ్లీ మారిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ షెడ్యూల్
- రెండు రాష్ట్రాల్లోనూ నవంబర్ 30న ఓటర్ల తుది జాబితా వెల్లడి
- సీఈవోల విజ్ఞప్తి మేరకు షెడ్యూల్‌ను మార్చిన కేంద్ర ఎన్నికల సంఘం
- తెలంగాణలో నవంబర్ 26, ఏపీలో నవంబర్ 20 వరకు పొడిగించిన అభ్యంతరాల గడువు
- తెలంగాణలో 2.59 కోట్లు, ఏపీలో 42.55 లక్షల ఓటర్ల పేర్లకు తుది జాబితాలో చోటు

ఢిల్లీ,: రెండు తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (SIR) కార్యక్రమ షెడ్యూ ల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) మరోసారి మార్పు చేసింది. రెండు రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారుల (సీఈవోలు) విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకుంది. తాజా మార్పులతో రెండు రాష్ట్రాల్లోనూ ఓటర్ల తుది జాబితా నవంబర్ 30వ తేదీన ప్రచురితం కానుంది. ఈ మేరకు ఎన్నికల సంఘం రెండు రాష్ట్రాల సీఈవోలకు వేర్వేరుగా సమాచారం అందించింది. ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పులపై వచ్చిన క్లెయిమ్‌లు, అభ్యంతరాల పరిష్కారానికి సంబంధించిన గడువును తెలంగాణలో నవంబర్ 26 వరకు, ఆంధ్రప్రదేశ్‌లో నవంబర్ 20 వరకు పొడిగించింది. వాస్తవానికి పాత షెడ్యూల్ ప్రకారం



2వ పేజీలో...

దయనీయ స్థితిలో ఐడీబీఐని అప్పగించారు

ఇప్పుడు కాల్స్ ఒత్తిడిలేదు రాహుల్‌కు నిర్మలమ్మ కౌంటర్

ఢిల్లీ,: ఐడీబీఐ బ్యాంక్‌లో మెజార్టీ వాటాను కెనడాకు చెందిన ఫెయిర్‌ఫాక్స్‌కు విక్రయించే ప్రతిపాదన రాజకీయంగా దుమారం రేపుతోంది. మెజార్టీ వాటా విక్రయాన్ని కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ వ్యతిరేకిం చారు. బ్యాంక్ ఉద్యోగులకు తన మద్దతు తెలియజేశారు. ఈ నేపథ్యంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పందించారు. "కాంగ్రెస్ హయాంలో ఎలాంటి నిబంధన లు పాటించకుండా రాజకీయంగా పలుకుబడి ఉన్న వ్యాపారవేత్తలకు అప్పులు ఇచ్చేలా పబ్లిక్ సెక్టార్ బ్యాంక్‌ల పై ఒత్తిడి తెచ్చారు. మొండి బకాయిలతో ఐడీబీఐ బ్యాంక్ తీవ్ర నష్టాలపాలైంది. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చే సమయంలో అది దయనీయస్థితిలో ఉంది. అలాంటి దశలో మాకు అప్పగించారు. మోదీ ప్రభుత్వం ముందుచూపు విధానాలు దానిని మళ్లీ గాడినపడేశాయి. రూ.25వేల కోట్లకుపైగా మూలధనాన్ని సమీకరించి, బ్యాంక్‌ను పూర్వస్థితికి తీసుకు వచ్చింది.

నిలేక తిరుగు తున్నానా? .. రేవంత్

సర్కార్ను కూల్చేదాకా ఆగను: ఈటల రాజేందర్

జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ తరలింపు కోసం ఈటల పాదయాత్ర
ప్రభుత్వాన్ని కూల్చే వరకు తన యాత్ర ఆగదని హెచ్చరిక
నిధులు తేలేకపోతే రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాల్
డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ సిద్ధం చేయాలని డిమాండ్
డంపింగ్ యార్డ్ వల్ల ప్రజల ఆరోగ్యం దెబ్బతింటోందని ఆవేదన



జవహర్ నగర్ డంపింగ్ తరలించాలనే యార్డ్ను డిమాండ్తో బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ చేపట్టిన పాద యాత్ర ఉద్రిక్తంగా సాగుతోంది. ఈ క్రమంలో ఆయన రేవంత్ రెడ్డి ప్రభు త్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుప డ్డారు. కేవలం డంపింగ్ యార్డ్ తరలి ాచేంతవరకే కాదు, కాంగ్రెస్ ప్రభు త్వాన్ని కూల్చే వరకు తన యాత్ర ఆగ దని ఆయన హెచ్చరించారు. పని లేక తిరుగుతున్నానంటూ కాంగ్రెస్ నేతలు చేస్తున్న విమర్శలపై ఈటల ఘాటుగా స్పందించారు.

... 2 ...

పనిలేక తిరుగుతున్నానా?

రేవంత్ సర్కార్ను కూల్చేదాకా ఆగను

- జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ తరలింపు కోసం ఈటల పాదయాత్ర
- ప్రభుత్వాన్ని కూల్చే వరకు తన యాత్ర ఆగదని హెచ్చరిక
- నిధులు తేలేకపోతే రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాల్
- డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ సిద్ధం చేయాలని డిమాండ్
- డంపింగ్ యార్డ్ వల్ల ప్రజల ఆరోగ్యం దెబ్బతింటోందని ఆవేదన



2వ పేజీలో...

హైదరాబాద్,: జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్‌ను తరలించాలనే డిమాండ్‌తో బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ చేపట్టిన పాదయాత్ర ఉద్రిక్తంగా సాగుతోంది. ఈ క్రమంలో ఆయన రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేవలం డంపింగ్ యార్డ్ తరలించేంతవరకే కాదు, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చే వరకు తన యాత్ర ఆగదని ఆయన హెచ్చరించారు. పనిలేక తిరుగుతున్నానంటూ కాంగ్రెస్ నేతలు చేస్తున్న విమర్శలపై ఈటల ఘాటుగా స్పందించారు. "డంపింగ్ యార్డ్ తొలగింపు కోసం నేను పాదయాత్ర చేస్తుంటే, ఈటల రాజేందర్‌కు పనిలేక తిరుగుతున్నాడని కాంగ్రెస్ నేతలు అంటున్నారు.



మెట్రో రెండో దశకు కేంద్రం గ్రీన్‌సిగ్నల్

హైదరాబాద్, : భాగ్యనగర ప్రజా రవాణా వ్యవస్థలో సరికొత్త విప్ల వానికి నాంది పలుకుతూ హైదరా బాద్ మెట్రో రైల్ రెండో దశ ప్రాజెక్టు కు కేంద్ర ప్రభుత్వం అధికారికంగా గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. నగరం నలు మూలలా శరవేగంగా విస్తరిస్తున్న ట్రాఫిక్ రద్దీని నియంత్రించడంతో పాటు అంతర్జాతీయ స్థాయి కనెక్టివి టీని తీసుకురావడమే లక్ష్యంగా మొత్తం రూ. 24,269 కోట్ల భారీ అంచనా వ్యయంతో ఈ విస్తరణ ప్రాజెక్టును కేంద్ర గృహనిర్మాణ, వట్ట ణ వ్యవహారాల శాఖ ఆమోదిం చింది. ఈ ప్రాజెక్టును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యం తో 50:50 జాయింట్ వెంచర్‌గా చేపట్టనున్నారు. తెలంగాణ ప్రభు త్వం ప్రతిపాదించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక ను కేంద్రం క్షుణ్ణంగా పరిశీ లించి అనుమతులు మంజూరు చేయడంతో నగరవాసుల దశాబ్దాల నిరీక్షణకు తెరపడింది. ఈ రెండో దశ విస్తరణలో భాగంగా మొత్తం 76.4 కిలోమీటర్ల మేర 5 ప్రధాన కారిడార్లను నిర్మించను న్నారు. శంషా బాద్ విమానాశ్రయం అనుసంధాన మే ప్రధాన లక్ష్యంగా రాయదుర్గం నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ వరకు 29 కిలోమీటర్ల కారిడార్-4 అతిపెద్ద మార్గంగా రూపుదిద్దుకోనుంది.

మెట్రో రెండో దశకు కేంద్రం గ్రీన్‌సిగ్నల్

మొదటిపేజీ తరువాయి...

దీంతో పాటు పాతబస్తీ కనెక్టివిటీని పెంచుతూ ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు 7.5 కిలోమీటర్లు , మియాపూర్ నుంచి పటాన్‌చెరు వరకు 13.4 కిలోమీటర్లు , ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు 7.1 కిలోమీటర్లు , నాగోల్ నుంచి చాంద్రాయణగుట్ట మీదుగా మైలార్‌దేవ్‌పల్లి, ఆరాంఘర్ వరకు 19.4 కిలోమీటర్ల మేర మార్గాలను అభివృద్ధి చేయనున్నారు. ఈ రూట్లతో నగరంలోని ఐటీ కారిడార్లు, పారిశ్రామిక వాడలు, పాతబస్తీ , శివారు ప్రాంతాలకు నేరుగా మెట్రో అనుసంధానం ఏర్పడనుంది.ప్రాజెక్టు ఆర్థిక రూపకల్పనను పరిశీలిస్తే.. మొత్తం రూ. 24,269 కోట్ల వ్యయంలో కేంద్ర ప్రభుత్వం 18 శాతం రూ. 4,368 కోట్లు , తెలంగాణ ప్రభుత్వం 33 శాతం రూ. 8,008 కోట్లు భరించనున్నాయి. మిగిలిన 48 శాతం నిధులను రూ. 11,653 కోట్లు జపాన్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్ ఏజెన్సీ , ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ వంటి అంతర్జాతీయ ఆర్థిక సంస్థల నుంచి దీర్ఘకాలిక రుణాల రూపంలో సమీకరించనున్నారు. రెండో దశను పూర్తిగా ప్రభుత్వ సంయుక్త యాజమాన్యంలో నిర్మించాలని నిర్ణయించడం ద్వారా వనుల్లో జాప్యాన్ని నివారించేందుకు పటిష్టమైన కార్యాచరణను సిద్ధం చేశారు.ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును రాబోయే నాలుగేళ్లలో, అంటే 2029 నాటికి పూర్తి చేసి నగర ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులు గడువుగా నిర్దేశించుకున్నారు. ఫేజ్-2 అందుబాటులోకి వస్తే హైదరాబాద్ మెట్రో నెట్‌వర్క్ దాదాపు 145 కిలోమీటర్లకు పైగా విస్తరించి, దేశంలోనే రెండో అతిపెద్ద మెట్రో వ్యవస్థగా మరింత పటిష్టపడనుంది.

అమెరికన్ల ఉద్యోగాలు విదేశీయులకు ఇస్తే ఊరుకోం

మొదటిపేజీ తరువాయి...

ఢిల్లీ,: అమెరికన్ల ఉద్యోగాలను విదేశీ కార్మికులకు కట్టబెట్టే కంపెనీలపై చర్యలు తీసుకుంటామని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ స్పష్టం చేశారు. వీసా మోసాలకు పాల్పడే సంస్థలు, అమెరికా ఉద్యోగులను తొలగించి వారి స్థానంలో విదేశీ కార్మికులను నియమించే కంపెనీల యాజమాన్యాలే లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతోందని వెల్లడించారు. టెక్సాస్‌లోని వెదర్‌ఫోర్డ్‌లో ఎన్నికల ప్రచార సభలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దేశ సార్వభౌమాధికారం అంటే అమెరికా పౌరుల ప్రయోజనాలను కాపాడటమేనని వాన్స్ అన్నారు. అమెరికా ఉద్యోగులను తొలగించి, వారి స్థానంలో విదేశీ కార్మికులను నియమించే సంస్థలపై చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. అయితే ఏయే కంపెనీలపై దర్యాప్తు జరుగుతోంది? ఏ వీసా కేటగిరీకి సంబంధించి అక్రమాలు జరిగాయి? అనే వివరాలను ఆయన వెల్లడించలేదు. అమెరికా కార్మికులకు మేలు చేసేలా వాణిజ్య విధానాలను రూపొందిస్తున్నామని వాన్స్ చెప్పారు. దేశంలో కొత్తగా 670 బిలియన్ డాలర్ల తయారీ రంగ పెట్టుబడులు వచ్చాయని పేర్కొన్నారు. ఓడరేవులు, చమురు శుద్ధి కేంద్రాలు, కర్మాగారాల విస్తరణతో స్థానికంగా ఉద్యోగాలు పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ అభివృద్ధిలో టెక్సాస్ కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. యువత సొంత ఇల్లు కొనుగోలు చేయగలిగేలా చర్యలు తీసుకుంటున్నామని వాన్స్ తెలిపారు. వాల్‌స్ట్రీట్ సంస్థలు, విదేశీ పెట్టుబడిదారులు ఇళ్ల కొనుగోళ్లపై చూపే ప్రభావాన్ని తగ్గించే ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పారు. టిప్స్ ద్వారా వచ్చే ఆదాయం, అదనపు పని గంటల వేతనాలు, సీనియర్లకు పన్ను ఉపశమనం కల్పించే చర్యలను ప్రస్తావించారు. చిన్నపిల్లలున్న కుటుంబాలకు ప్రయోజనాలు పెంచడంపైనా మాట్లాడారు. యువత సొంత ఇళ్లు కొనుక్కొని, కుటుంబాలను ఏర్పరచుకుని, స్థిరమైన ఉద్యోగాలతో జీవించే పరిస్థితులు రావాలని వాన్స్ ఆకాంక్షించారు. తన చిన్ననాటి అనుభవాలను గుర్తుచేసుకుంటూ.. మందులు కొనాలా? ఆహారం కొనాలా? అని ఆలోచించాల్సిన పరిస్థితులు తన కుటుంబంలో ఉండేవని చెప్పారు. సామాన్య కుటుంబాల జీవన వ్యయాన్ని తగ్గించడం ప్రభుత్వ బాధ్యతగా అభివర్ణించారు. కెన్ పాక్స్‌టన్ అమెరికా సెనేట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వాన్స్ ఈ సభలో పాల్గొన్నారు. ఉద్యోగాలు, సరిహద్దు భద్రత, ఇంధన ఉత్పత్తి, జీవన వ్యయాల తగ్గింపును ప్రస్తావి స్తూ రిపబ్లికన్ అభ్యర్థులకు మద్దతివ్వాలని ఓటర్లను కోరారు.

భూసారాన్ని కాపాడితేనే భవిష్యత్

మండల వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్



మాగనూరు : సాగు భూముల సారవంతాన్ని కాపాడుతూ, భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన నేలను అందించాలనే లక్ష్యంతో ఖేత్ బచావో అభియాన్ ను నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్ తెలిపారు. నేరడగం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో భూసార పరిరక్షణ, సేంద్రియ ఎరువుల వినియోగం, పంటల మార్పిడి, ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ వ్యవసాయ భూముల సారవంతాన్ని కాపాడుకోవడం ప్రతి రైతు బాధ్యత అని అన్నారు. అధిక రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి, పశువుల ఎరువు, కంపోస్టు, పచ్చిరొట్ట ఎరువులను వినియోగించడం ద్వారా నేల ఆరోగ్యాన్ని మెరుగుపరుచు కోవచ్చని సూచించారు. నేలలో సేంద్రియ కర్బనం పెరగడం వల్ల నీటిని నిల్వ చేసుకునే సామర్థ్యం పెరిగి, పంటలకు మేలు చేసే సూక్ష్మజీవుల అభివృద్ధికి దోహదపడుతుందని వివరించారు. వరి కోత అనంతరం మిగిలిన పంట అవశేషాలను కాల్చడం వల్ల నేలలోని ఉపయోగకర మైన సూక్ష్మజీవులు నశించడంతో పాటు, నేలలోని పోషకాలు తగ్గి పర్యావరణ కాలుష్యం ఏర్పడుతుందని తెలిపారు. పంట అవశేషాలను కాల్చకుండా భూమిలో కలియదున్నడం లేదా కంపోస్టుగా తయారు చేసి వినియోగించడం ద్వారా భూసారాన్ని కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. రైతులు పంటల మార్పిడిని పాటించాలని, వరి తర్వాత శనగ, పెసర, మినుము వంటి పప్పుధాన్యాల పంటలను సాగు చేయడం ద్వారా నేల ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవడంతో పాటు అదనపు ఆదాయం పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి అనిల్, గ్రామ సర్పంచ్, రైతులు పాల్గొన్నారు.

ఉక్రెయిన్‌పై రష్యా భీకర దాడులు

మొదటిపేజీ తరువాయి...

మృతుల్లో 11 ఏళ్ల బాలుడు కూడా ఉన్నాడని, ఓ వ్యక్తి తన రెండు కాళ్లను కోల్పోయాడని ప్రాంతీయ గవర్నర్ ఒలెక్సాండర్ హంజా వెల్లడించారు. ప్లాట్‌ఫామ్‌పై మృతదేహాలు, రక్తపు మడుగులు, ధ్వంసమైన రైళ్లతో భయానక వాతావరణం నెలకొందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఇదే రోజు ఉక్రెయిన్‌లోని ఇతర ప్రాంతాల్లోనూ రష్యా దాడులు చేసింది. చెర్నిహివ్ నగరంలో జరిగిన దాడిలో 15 ఏళ్ల వయసున్న ఇద్దరు బాలికలు మరణించారు. క్రెమెన్‌చుక్‌లో ఓ నివాస భవనంపై డ్రోన్ దాడి జరగడంతో ముగ్గురు చనిపోగా, 15 మంది గాయపడ్డారు. దేశవ్యాప్తంగా ఈ దాడుల్లో గాయపడిన వారి సంఖ్య 50కి పైగా ఉన్నట్లు అంచనా. ఈ దాడిని ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్‌స్కీ "అత్యంత భయంకరమైనది"గా అభివర్ణించారు. సాధారణ ప్రయాణికులు, పౌరులు ఉండే రైల్వే స్టేషన్‌ను లక్ష్యంగా చేసుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రష్యాపై అమెరికా, ఐరోపా దేశాలు మరింత కఠినమైన ఆంక్షలు విధించాలని మరోసారి పిలుపునిచ్చారు. అయితే, ఈ దాడికితామే బాధ్యులమనిరష్యా ప్రకటిం చలేదు. పౌరులను ఉద్దేశపూర్వకంగా లక్ష్యం చేసుకోలేదని, సైనిక, రవాణా కేంద్రాలపైనే తమ దాడులు ఉంటాయని రష్యా వాదిస్తోంది.

రేవంత్ సర్కార్‌ను కూల్చేదాకా ఆగను

మొదటిపేజీ తరువాయి...

కేవలం డంపింగ్ యార్డ్ తరలించేదాకా మాత్రమే కాదు.. మీ ప్రభుత్వం కూలిపోయే వరకు నేను తిరుగుతూనే ఉంటా" అని ఆయన స్పష్టం చేశారు. జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ రీసైక్లింగ్ కోసం అయ్యే ఖర్చుపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్) సిద్ధం చేయాలని ఈటల డిమాండ్ చేశారు. నివేదిక ఇస్తే, ప్రధానమంత్రి మోదీని ఒప్పించి అవసరమైన నిధులను తానే తీసుకొస్తానని ప్రకటించారు. ఒకవేళ తాను నిధులు తీసుకురావడంలో విఫలమైతే, రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటానని సవాల్ విసిరారు. అక్టోబర్ 27న ఏదులాబాద్‌లోని శ్రీరంగనాథ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ఈటల తన పాదయాత్రను ప్రారంభించారు. డంపింగ్ యార్డ్ కాలుష్యం వల్ల పరిసర గ్రామాలు, కాలనీల్లోని ప్రజల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటోందని, గాలి, భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయని, తక్షణమే దాన్ని తరలించాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు.

నిలేక తిరుగు తున్నానా? .. రేవంత్ సర్కార్ను కూల్చేదాకా ఆగను: ఈటల రాజేందర్

మొదటిపేజీ తరువాయి...

"డంపింగ్ యార్డ్ తొలగింపు కోసం నేను పాద యాత్ర చేస్తుంటే, ఈటల రాజేందర్కు పనిలేక తిరుగుతున్నాడని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. కేవలం డంపింగ్ యార్డ్ తరలించేదాకా మాత్రమే కాదు.. మీ ప్రభుత్వం కూలిపోయే వరకు నేను తిరుగుతూనే ఉంటా" అని ఆయన స్పష్టం చేశారు. జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ రీసైక్లింగ్ కోసం అయ్యే ఖర్చుపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్) సిద్ధం చేయాలని ఈటల డిమాండ్ చేశారు. నివేదిక ఇస్తే, ప్రధానమంత్రి మోదీని ఒప్పించి అవసరమైన నిధులను తానే తీసుకొస్తానని ప్రకటించారు. ఒకవేళ తాను నిధులు తీసుకురావడంలో విఫలమైతే, రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటానని సవాల్ విసిరారు. అక్టోబర్ 27న ఏదులాబాద్లోని శ్రీరంగనాథ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ఈటల తన పాదయాత్రను ప్రారంభించారు. డంపింగ్ యార్డ్ కాలుష్యం వల్ల పరిసర గ్రామాలు, కాలనీల్లోని ప్రజల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటోందని, గాలి, భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయని, తక్షణమే దాన్ని తరలించాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు.

నవంబర్ 30న ఏపీ, తెలంగాణ ఓటర్ల తుది జాబితా

మొదటిపేజీ తరువాయి...



తెలంగాణలో నవంబర్ 9న, ఆంధ్రప్రదేశ్‌లో అక్టోబర్ 30నే తుది జాబితా విడుదల కావాల్సి ఉంది. అయితే, క్షేత్రస్థాయిలో ప్రక్రియ ఇంకా పూర్తి కాకపోవడంతో సీఈవోల అభ్యర్థన మేరకు ఈసీ గడువును పొడిగించింది. సవరించిన షెడ్యూల్ వివరాలను క్షేత్రస్థాయి అధికారులందరికీ తెలియజేయాలని, మీడియా ద్వారా ప్రజలకు విస్తృత ప్రచారం కల్పించాలని ఈసీ తమ ఆదేశాల్లో స్పష్టం చేసింది. అదేవిధంగా మార్పు చేసిన షెడ్యూల్ గురించి రాజకీయ పార్టీలకు కూడా రాతపూర్వకంగా సమాచారం అందించాలని సూచించింది.గణాంకాల వివరాలు: ప్రత్యేక సవరణ ప్రక్రియ ప్రారంభానికి ముందు తెలంగాణలో 3,38,26,448 మంది ఓటర్లు ఉండగా, వారిలో 2,64,87,213 మంది మాత్రమే తమ వివరాలను నమోదు చేసుకు న్నారు. మిగిలిన 73,39,235 మంది ఓటర్లను వలస వెళ్లినవారు, మరణించినవారు, చిరునామా మారినవారు, నకిలీ ఓట్ల (ఘూణ) కేటగిరీ కింద గుర్తించి డ్రాఫ్ట్ జాబితా నుంచి తొలగించారు. అక్టోబర్ 29 నాటికి అందిన సమాచారం ప్రకారం.. తెలంగాణలో జారీ చేసిన 92,88,188 నోటీసులకు గానూ 92,81,189 నోటీసులు ఓటర్లకు అందజేశారు. వీటిలో 92,08,443 నోటీసులపై విచారణ పూర్తయింది. ఇప్పటివరకు మొత్తం 2,59,22,684 మంది ఓటర్ల పేర్లను తుది జాబితాలో చేర్చడానికి అధికారులు ఆమోదం తెలిపారు. వీరిలో 59,31,395 మంది ఓటర్ల విషయంలో ఉన్న సాంకేతిక సమస్యలను పరిష్కరించారు. మరో 30,64,168 మందిని 2002 నాటి జాబితా నుంచి మ్యాపింగ్ చేశారు. విచారణ అనంతరం 50,690 మంది ఓటర్లు జాబితాలో చేరడానికి అర్హులు కారని అధికారులు తేల్చారు.ఇక, ఆంధ్రప్రదేశ్ విషయానికొస్తే.. ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి 44,28,858 నోటీసులపై విచారణ పూర్తయింది. వీరిలో 42,55,630 మంది ఓటర్ల పేర్లను తుది జాబితాలో చేర్చడానికి ఆమోదం లభించింది. పరిశీలన తర్వాత 1,73,662 మంది ఓటర్లు జాబితాలో చోటు దక్కించుకోవడానికి అర్హులు కారని అధికారులు నిర్ధారించారు.

ఉపాధి పనులతో గ్రామాల అభివృద్ధి

- తాళ్లగొమ్ముూరు రైతు వేదికలో మేట్లకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం: జడ్పీ సీఈవో నాగలక్ష్మి



బూర్గంపహాడ్, అక్టోబర్ 30 : ఉపాధి పనులతో గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని, గ్రామ స్థాయిలో అభివృద్ధి పనులను సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు వీబీ-జీ-రామ్ జీ పథకం అమలులో మేట్లు నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని జడ్పీ సీఈవో నాగలక్ష్మి అన్నారు. శుక్రవారం బూర్గంపహాడ్ మండల పరిధిలోని తాళ్లగొమ్ముూరు రైతు వేదికలో ఇరవెండి, మోతేపట్టినగర్, తాళ్లగొమ్ముూరు, కోయగూడెం, సారపాక, ముసలిమడుగు, కృష్ణసాగర్ పంచాయతీల మేట్లకు జరిగిన ఒకరోజు శిక్షణా కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామాల్లో అందుబాటులో ఉన్న వీబీ జీ రామ్ జీ పథకం నిధులు సద్వినియోగం చేసుకుని అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని సూచించారు. గ్రామ అవసరాలను గుర్తించి ప్రజలకు ఉపయోగపడే పనులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రధానంగా నీటి సంరక్షణకు దోహదపడే పనులు విస్తృతంగా చేపట్టాలన్నారు. ఎంపీడీవో జమలారెడ్డి మాట్లాడుతూ.. ఇంకుడు గుంతల నిర్మాణం, నీటి సంరక్షణ పనులను విస్తృతంగా చేపట్టాలన్నారు. గ్రామాల్లో భూగర్భజలాల పెంపునకు దోహదవడే వనులపై దృష్టిసారించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి రవీంద్రనాథ్ ఠాగూర్, ఎంపీవో రామకృష్ణ, ఈజీఎస్ ఏపీవో విజయలక్ష్మి, ఈసీ వెంకట్, టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఆయా పంచాయతీల సర్పంచులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

'వనం-పీవీ ఘనం ' పుస్తకాన్ని ఆవిష్కరించిన గవర్నర్



హైదరాబాద్ : ఎమ్మెల్సీ సురభి వాణీదేవి రచించిన 'వనం- పీవీ ఘనం అనే పుస్తకాన్ని గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా శుక్రవారం ఆవిష్కరించారు. బేగంపేటలోని శ్రీ రామానంద తీర్థ మెమోరియల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్సీ సురభి వాణీదేవి, శాసనమండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. భారతరత్న, మాజీ ప్రధాని పివి నరసింహ రావు పర్యావరణ పరిరక్షణ కోసం ఎంతో కృషి చేశారని, ఆయన స్ఫూర్తితో ఆయన కుమార్తె ముందుకు సాగడం అభినందనీయం అన్నారు. రామానంద తీర్థ మెమోరియల్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు విద్యాబోధన, ఇతర సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ టి. మహేశ్వరి, నిర్వాహకులు ప్రభాకర్, చంద్రశేఖర్, నాయకులు టి. శ్రీహరి, శ్రీనివాస్ గౌడ్, శేఖర్, ఆరీఫ్ తదితరులు పాల్గొన్నారు.


దయనీయ స్థితిలో ఐడీబీఐని అప్పగించారు

మొదటిపేజీ తరువాయి...

దాంతో బ్యాంక్ ఇప్పుడు వృద్ధి పథంలో అడుగులు వేసింది. ఐడీబీఐ బ్యాంక్ పునర్వ్యవస్థీకరణలో నియమ నిబంధనలన్నింటినీ పాటించాం. ఈ విషయాన్ని ఇప్పటికే స్పష్టం చేశాం. కాంగ్రెస్ హయాంలో బ్యాం కింగ్ వ్యవస్థలో పలుకుబడి ఉన్నవారికి, సామాన్య పౌరులకు భిన్నమైన నియమావళి ఉండేది. ఆశకం ముగిసింది. ఇప్పుడు సామాన్య ప్రజల కు రుణాలు సులభంగా అందుబాటులో ఉన్నాయి. ఫోన్ కాల్స్‌తో రుణాలు ఇవ్వాలని ఉ ద్యోగులపై ఎలాంటి ఒత్తిడి లేదు" అని ఆర్థిక మంత్రి సోషల్ మీడియాలో సుదీర్ఘ పోస్టు పెట్టారు. ఐడీబీఐ బ్యాంక్ లో ప్రభుత్వం, ఎల్ఐసీకి ఉన్న 60.72% మెజారిటీ వాటాను కెనడాకు చెందిన ఫెయిర్‌ఫాక్స్ ఫైనాన్షియల్ హోల్డింగ్స్ సంస్థకు రూ.52,878 కోట్లకు విక్రయించేందుకు కేంద్ర మంత్రి మండలి అక్టోబరు 14న ఆమోదం తెలిపింది. ఈ ప్రతిపాదనను ఐడీబీఐ అధికారులు, ఉ ద్యోగుల ఐక్య వేదిక (యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ ఐడీబీఐ ఆఫీసర్స్ అండ్ ఎంప్లాయిస్) వ్యతిరేకిస్తోంది. ఈ ప్రక్రియను తక్షణమే నిలిపేయాలని, పార్లమెంటరీ పర్యవేక్షణలో సమగ్ర సమీక్ష జరపాలని డిమాండు చేసింది. మరోవైపు, లాభాల బాటలో ఉ న్న బ్యాంకును అమ్మడం సరికాదని రాహుల్ కేంద్రంపై విమర్శలు చేశారు. కాంగ్రెస్ హయాంలో బ్యాంకులు దేశ అభివృద్ధి కోసం ఏర్పాటైతే.. మోదీ హయాంలో అవి అమ్ముడవుతున్నాయని విమర్శించారు.

రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా పెట్టాలి

పోలీసులకు అచ్చంపేట డీఎస్పీ శ్రీనివాస్ ఆదేశం!



అచ్చంపేట: స్థానిక రౌడీషీటర్ల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని అచ్చంపేట డీఎస్పీ శ్రీనివాస్ పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం అచ్చంపేట పోలీస్ స్టేషన్‌ను ఆయన తనిఖీ చేశారు.ఫిర్యాదులపై వేగంగా స్పందించాలి: ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన డీఎస్పీ.. కార్యాలయాన్ని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు ప్రశాంతమైన వాతావరణం కల్పించాలని, వారు ఇచ్చే ప్రతి ఫిర్యాదుపై వేగంగా స్పందించాలని తెలిపారు. పారదర్శకంగా విచారణ చేపట్టి బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫిర్యాదుదారుల సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలి: అచ్చంపేట ప్రాంతంలోని రౌడీషీటర్ల వివరాలను అడిగి తెలుసుకున్న డీఎస్పీ, వారి కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని ఎస్సై నరేష్‌తో పాటు సంబంధిత అధికారులకు సూచించారు. పోలీస్ స్టేషన్‌లోని రిసెప్షన్, రైటర్‌తో పాటు ఇతర సిబ్బంది పనితీరును సమీక్షించి విధుల నిర్వహణపై పలు సూచనలు చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను పరిశీలించారు. కేసులు ఎక్కువకాలం పెండింగ్‌లో ఉండకుండా దర్యాప్తును వేగవంతం చేసి త్వరితగతిన పరిష్కరించాలని ఎస్సై నరేష్‌ను ఆదేశించారు. విధి నిర్వహణలో సిబ్బంది చూపుతున్న పనితీరును ప్రశంసిస్తూ, ఇదే స్ఫూర్తితో మరింత మెరుగ్గా పనిచేయాలని సూచించారు. ఈ తనిఖీలో అచ్చంపేట సీఐ నాగరాజు, ఎస్సై నరేష్‌తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సీఈసీపై ఇండియా కూటమి సమరం

మొదటిపేజీ తరువాయి...

సవరణ ప్రక్రియ, ఓటర్ల పేర్ల తొలగింపు వంటి అంశాలపై ప్రతిపక్ష నేతలు చర్చించనున్నారు. ముఖ్యంగా దేశవ్యాప్తంగా సుమారు 13.5 కోట్ల మంది ఓటర్ల పేర్లు జాబితాల నుంచి తొలగించారనే అంశాన్ని ప్రధానంగా ప్రస్తావించను న్నట్లు సమాచారం. ఓటుహక్కు పరిరక్షణ, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, ఎన్నికల సంఘం స్వతంత్రత వంటి అంశాలపై తమ అభిప్రాయాలను ఈ వేదిక ద్వారా ప్రజల ముందుకు తీసుకెళ్లాలని ఇండియా కూటమి భావిస్తోంది. ఈ కార్యక్రమాన్ని రాజ్యసభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తన ప్రసంగంతో మొదలుపెట్టనున్నారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ముగింపు ప్రసంగం చేయనున్నారు. ఇండియా కూటమిలోని 19 రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ వాదనలు వినిపించనున్నారు. ఒక్కో పార్టీ ప్రతినిధికి ఐదు నిమిషాల చొప్పున సమయం కేటాయించారు. మొత్తం 30 మంది వక్తలు ఈ సమావేశంలో ప్రసంగించనున్నారు.



అటవీ హక్కుల కోసం ఆదివాసీలు, గిరిజనేతరుల పోరుబాట

లింగాపూర్‌లో భారీ ధర్నా

జననినాదం,సిర్పూర్(యు),లింగాపూర్ అక్టోబర్ 30: అటవీ హక్కుల సాధన కోసం ఆదివాసీలు, గిరిజనేతరులు ఐక్యంగా కదం తొక్కారు. అటవీ హక్కుల చట్టం–2006ను పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం లింగాపూర్ మండల కేంద్రంలో భారీ ధర్నా నిర్వహించారు. 'చలో లింగాపూర్' పిలుపులో భాగంగా చేపట్టిన ఈ ఆందోళనకు వివిధ గ్రామాల నుంచి ఆదివాసీలు, గిరిజనేతర రైతులు, ప్రజాసంఘాల నాయకులు పెద్దఎత్తున తరలివచ్చారు. సుమారు 2 వేల మందికి పైగా పాల్గొని తమ హక్కుల కోసం నినదించారు. దీంతో మండల కేంద్రం జనసందోహంతో కిక్కిరిసింది.

పోడు భూములకు హక్కులు కల్పించాలి..

అటవీ హక్కుల చట్టం–2006ను సమర్థంగా అమలు చేసి, తరతరాలుగా సాగు చేసుకుంటున్న పోడు భూములకు పూర్తిస్థాయిలో హక్కులు కల్పించాలని ఆందోళనకారులు డిమాండ్ చేశారు. అటవీ భూములపై ఆధారపడి జీవిస్తున్న ఆదివాసీ, గిరిజనేతర కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు. సాగు భూములకు అర్హులైన గిరిజన, గిరిజనేతర రైతులకు పట్టాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

మౌలిక వసతులు కల్పించాలి..

అటవీ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు విద్య, వైద్యం, ఉపాధి తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని నాయకులు కోరారు. అటవీ హక్కుల పేరుతో తరతరాలుగా అడవిని నమ్ముకొని జీవిస్తున్న ఆదివాసీ, గిరిజనేతర కుటుంబాలను ఇబ్బందులకు గురిచేయవద్దని స్పష్టం చేశారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను పరిరక్షించడంతో పాటు తమ జీవనాధారమైన భూములపై హక్కులు కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివాసీలు, గిరిజనేతరులు తమ హక్కుల సాధన కోనం ఐక్యంగా ఉద్యమించాలని నాయకులు పిలుపునిచ్చారు. హక్కులు సాధించే వరకు సమష్టిగా పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ ధర్నాలో వివిధ గ్రామపంచాయతీల సర్పంచులు, ప్రజాసంఘాల ప్రతినిధులు, నాయకులు, మహిళలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈకార్యక్రమంలో 14 గ్రామల సర్పంచ్‌లు జాధవ్ రాజశేఖర్,జాణోత్ కిషన్, జోతిరామ్,రాటోడ్ ఉదయ్‌సింగ్, ఆత్రం శేషనారాయణ,మర్సకోలా అనసూయ జుగాదిరావ్,సులోచన,మారుబాయి, రాటోడ్ సునిత నేహ్రు,నాయకులు విశ్వంబర్, ఆత్రం అనిల్, చావాన్ గుణ్వత్‌రావు, జాధవ్





గణపత్,అడే లక్ష్యనాయక్,రాటోడ్ బాలిరామ్,లింగాపూర్ రాటోడ్ కిరణ్ నాయక్,సోయం ముకుంద్‌రావు,జాధవ్ రమేష్,వివిధ గ్రామల నాయకులు గ్రామ పటేల్, దేవారిలు, ప్రజలు,గిరిజన నేతలు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మానవ అక్రమ రవాణాపై అప్రమత్తంగా ఉండాలి..

ఏ హెచ్ టీయు ఆధ్వర్యంలో అవగాహన



జననినాదం,కెరమెరి,సిర్పూర్(యు), అక్టోబర్ 30: మానవ అక్రమ రవాణా నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పోలీసులు సూచించారు. కెరమెరి మండల కేంద్రంలో శుక్రవారం యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ (ఏహెచ్‌టీయూ) ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏహెచ్‌టీయూ ఎస్సై బిక్కులాల్, పోలీస్ కానిస్టేబుల్ దినేష్, మహిళా పోలీస్ కానిస్టేబుల్ వరలక్ష్మి ప్రజలకు మానవ అక్రమ రవాణాపై అవగాహన కల్పించారు.మానవ అక్రమ రవాణా వల్ల కలిగే అనర్థాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ముఖ్యంగా మహిళలు, చిన్నారుల భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు.అదేవిధంగా పోక్సో చట్టం, సైబర్ నేరాలపై కూడా అవగాహన కల్పించారు. ఎలాంటి సమస్యలు ఎదురైనా, సహాయం అవసరమైనా హెల్ప్‌లైన్ నంబర్ 040-45210960 ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కుంరం సూరు పోరాటం చిరస్మరణీయం

ఆయన సేవలు, త్యాగాలు భావితరాలకు స్ఫూర్తిదాయకం

డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ



జననినాదం,జైనూర్ 30:ఆదివాసీ కొలాం సమాజ హక్కుల పరిరక్షణ కోసం అమరజీవి కుంరం సూరు చేసిన పోరాటం చిరస్మరణీయమని డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ అన్నారు. కుంరం సూరు 29వ వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం జైనూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. తొలుత కుంరం సూరు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన కొలాం సమాజ అభ్యున్నతి కోసం ఆయన చేసిన సేవలు, త్యాగాలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని, ఆశయాలను కొనసాగిస్తూ ఆదివాసీల హక్కులు, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, మహనీయుల త్యాగాలను స్మరించుకోవడంతోపాటు వారి ఆశయాలను భావితరాలకు అందించడం అందరి బాధ్యతన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కూడ్మేత విశ్వనాథ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ రషీద్, సర్పంచులు కనక ప్రతిభ, తులసి, జాదవ్ రమేష్, ఇందిర, రహీమ్, అంబాజీ, భుజంగ్‌రావు, భగవంత్‌రావు, కొలం సూరు నిర్వహణ కమిటీ సభ్యులు బాపూరావు, కొండూ, భీమ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

జిల్లా కలెక్టర్ కె. హరిత



జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి అక్టోబర్ 30: ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని కలెక్టర్ కె. హరిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షేమ శాఖ పోస్ట్‌మెట్రిక్ వసతి గృహాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా వంటగది, వంట సామగ్రి, నిత్యావసర సరుకుల నిల్వ గదిని పరిశీలించారు. వసతి గృహంలో ఉంటున్న విద్యార్థినుల సంఖ్య, విధులు నిర్వహిస్తున్న వంట సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నిర్ణీత మెనూ ప్రకారం నాణ్యమైన, పౌష్టికాహారం అందించాలని సూచించారు. వసతి గృహ పరిసరాలతో పాటు వంటగది, మరుగుదొడ్లు, స్నానపు గదులను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యమివ్వాలని అధికారులకు సూచించారు.

కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి జాదవ్ అంబాజీ, వసతి గృహ సంక్షేమ అధికారి, సిబ్బంది పాల్గొన్నారు.

పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంవేగవంతం చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు



జననినాదం,మంచిర్యాల ప్రతినిధి అక్టోబర్ 30: ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను ఎలాంటి జాప్యం లేకుండా సకాలంలో పరిష్కరించాలని, కార్యాలయాలలో పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, కార్యాలయంలో వివిధ రెవెన్యూ అంశాలకు సంబంధించి జరుగుతున్న పనుల పురోగతిని అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జి.ఓ. నం.76, 59, ఎస్.ఐ.ఆర్. ప్రక్రియ, భూ భారతి క్రింద పెండింగ్‌లో ఉన్న ఫైళ్లు, మీ-సేవ ద్వారా జారీ చేయవలసిన వివిధ ధ్రువపత్రాల దరఖాస్తుల పరిష్కార స్థితిగతులపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎస్.ఐ.ఆర్. ప్రక్రియను మరింత వేగవంతం చేసి, నిర్దేశించిన కాలపరిమితి లోగా పూర్తి చేయాలని సూచించారు. భూ భారతి, ప్రభుత్వ ఉత్తర్వులకు సంబంధించిన ఫైళ్లతో పాటు మీ-సేవ ద్వారా జారీ చేయవలసిన పెండింగ్ ధ్రువపత్రాల దరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని తెలిపారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి రాకుండా చూడాలని, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత సమయంలో పరిష్కరించాలని తెలిపారు. పెండింగ్ ఫైళ్లపై ప్రత్యేక దృష్టి సారించి, రోజువారీ పురోగతిని పర్యవేక్షిస్తూ విధులలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఓట్ బచావో ర్యాలీకి ఢిల్లీకి జిల్లా కాంగ్రెస్ నేతలు...

డీసీసీ కార్యాలయం నుంచి బస్సు యాత్ర...ప్రారంభం.. జెండా ఊపిన సుగుణక్క, విశ్వప్రసాద్ రావు



జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి అక్టోబర్ 30: ఢిల్లీలో నవంబర్ 1న నిర్వహించనున్న 'ఓట్ బచావో -- దేశ్ బచావో' మెగా ర్యాలీలో పాల్గొనేందుకు జిల్లా కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ఢిల్లీకి బయలుదేరారు. ఈ నందర్భంగా ఆసిఫాబాద్‌లోని డీసీసీ కార్యాలయం వద్ద డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క, మాజీ డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్ రావు జెండా ఊపి బస్సు ప్రయాణాన్ని ప్రారంభించారు.ఆసిఫాబాద్, సిర్పూర్ (టి) నియోజకవర్గాలకు చెందిన మండల, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులతో పాటు జిల్లా స్థాయిలోని వివిధ అనుబంధ సంఘాల నాయకులు ఈ యాత్రలో పాల్గొన్నారు. డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క సైతం నాయకులు, కార్యకర్తలతో కలిసి బస్సులో ఢిల్లీకి పయనమయ్యారు.ఈ సందర్భంగా సుగుణక్క, విశ్వప్రసాద్ రావు మాట్లాడుతూ ఓటు హక్కు పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువల సంరక్షణ, భారత రాజ్యాంగ పరిరక్షణ లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ఈ మెగా ర్యాలీని నిర్వహిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పెద్ద సంఖ్యలో భాగస్వాములు కావడం సంతోషకరమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు ఓటు హక్కు పవిత్రతను కాపాడేందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి ప్రతి ఒక్కరూ మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు.



ఈ కార్యక్రమంలో మాజీ బాలేష్ గౌడ్, ఆసిఫాబాద్ రూరల్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపర్తి మురళి,సుజాయిత్ ఖాన్ ఇమ్రాన్,మహమ్మద్,డీసీసీ కార్యవర్గ సభ్యురాలు దుర్గం కళావతి, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాంచజన్య సంకల్ప సభ'కు గుండాల గ్రామస్థుల పయనం

'చలో ఇంద్రవెల్లి' పిలుపుతో భారీగా తరలిన గిరిజనులు



జననినాదం,తిర్యాణి 30: తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో కల్వకుంట్ల కవిత నేతృత్వాన ఇంద్రవెల్లిలో శుక్రవారం నిర్వహిస్తున్న 'పాంచజన్య సంకల్ప సభ'కు తిర్యాణి మండలం గుండాల గ్రామస్థులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. 'చలో ఇంద్రవెల్లి' పిలుపులో భాగంగా గిరిజనులు సభలో పాల్గొనేందుకు గ్రామం నుంచి బయలుదేరారు. ఆదివాసీల ఆత్మగౌరవ పోరాటానికి ప్రతీకగా నిలిచిన ఇంద్రవెల్లి అమరవీరుల స్తూపం వద్ద ఈ సభను ఏర్పాటు చేశారు. ఉచిత విద్య, ఉచిత వైద్యం, రైతు సంక్షేమం, యువతకు ఉపాధి, సామాజిక న్యాయం అనే ఐదు ప్రధాన అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతోపాటు, ప్రజా సమస్యలపై పార్టీ విధానాలు, భవిష్యత్తు కార్యాచరణను వివరించనున్నారు. ఈ నేపథ్యంలో గుండాల గ్రామం నుంచి గిరిజనులు భారీగా తరలివెళ్లారు.

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా చూడాలి

పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి
డీడీ జాదవ్ అంబాజీ
పలు ఆశ్రమ పాఠశాలల తనిఖీ



జననినాదం,జైనూర్ 30: విద్యార్థులు చదువులో రాణించి పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జాదవ్ అంబాజీ అన్నారు. శుక్రవారం జైనూర్ డివిజన్ పరిధిలోని హట్టి, పోచంలొద్ది గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు, విద్యా ప్రమాణాలు, పదో తరగతి పరీక్షల సన్నద్ధతను పరిశీలించారు. దసరా సెలవుల అనంతరం పాఠశాలలు పునఃప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థుల హాజరు శాతాన్ని సమీక్షించారు. విద్యార్థులందరూ క్రమం తప్పకుండా పాఠశాలలకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. బోధనలో నాణ్యత పెంచుతూ విద్యార్థుల విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.

వంద రోజుల కార్యాచరణ అమలుపై సమీక్ష..

పదో తరగతి విద్యార్థుల కోసం రూపొందించిన వంద రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక అమలును పరిశీలించారు. సబ్జెక్టుల వారీగా ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, వెనుకబడిన విద్యార్థులపై అదనపు శ్రద్ధ చూపాలని సూచించారు. పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేలా ప్రణాళికాబద్ధంగా బోధన సాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

సవరణ జీఓల జారీతో కోర్టు ధిక్కరణ కేసు ముగింపు

ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రత్యేక చట్టాల అమలుకు ఆదేశాలు
ఆదివాసుల రాజ్యాంగ హక్కులను కాపాడాలి
ఆదివాసి సేన రాష్ట్ర అధ్యక్షుడు కోవ దౌలత్‌రావు



జననినాదం,ఆదిలాబాద్ 30: ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రత్యేక చట్టాల అమలుకు సంబంధించి సాగించిన న్యాయపోరాటం ఫలించిందని ఆదివాసి సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కోవ దౌలత్‌రావు మొకాశి అన్నారు. షెడ్యూల్డ్ ప్రాంతాల్లో సాధారణ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులకు అధికారాలు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓలకు సవరణలు చేయడంతో కోర్టు ధిక్కరణ కేసు ముగిసిందన్నారు. 2022 మే 17న రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓలు 1874 షెడ్యూల్డ్ డిస్ట్రిక్ట్ యాక్ట్, 1924 నిబంధనల ప్రకారం ఏజెన్సీ ప్రాంతాలకు వర్తించవని అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదన్నారు. దీంతో 2022లో హైకోర్టులో డబ్ల్యూపీ నం.41597 దాఖలు చేసినట్లు పేర్కొన్నారు. 2025 మార్చి 18న సవరణ జీఓలు జారీ చేయాలని ఉన్నత న్యాయస్థానం ఆదేశించినా ప్రభుత్వం అమలు చేయకపోవడంతో 2026 జూన్ 10న సీసీ నం.2577/2026తో కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేసినట్లు వివరించారు. ఈ నెల 28న ప్రముఖ న్యాయవాది సీహెచ్ రవికుమార్ వాదనలు వినిపించగా, సవరణ జీఓలు జారీ చేసినట్లు అడిషనల్ అడ్వకేట్ జనరల్ వాటి ప్రతులను హైకోర్టుకు సమర్పించారని తెలిపారు. దీంతో ధర్మానసం కేసును ముగించిందని వెల్లడించారు. ఆదివాసుల రాజ్యాంగ హక్కులు, ప్రత్యేక చట్టాల అమలులో అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనేతరుల వలసలు పెరుగుతున్నాయని కోవ దౌలత్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఆదివాసుల భూములు అన్యాక్రాంతమవుతున్నాయని, వారి అస్తిత్వానికే ముప్పు ఏర్పడుతోందని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు, అధికారులు ఆదివాసుల రాజ్యాంగ హక్కులు, చట్టాలపై అవగాహనతో వ్యవహరించి వాటిని పకడ్బందీగా అమలు చేయాలని ఆయన పేర్కొన్నారు.

కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు తులం బంగారం ఇవ్వాలి

ఎన్నికల హామీని వెంటనే అమలు చేయాలి
ఎమ్మెల్యే కోవ లక్ష్మి
లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ



జననినాదం,తిర్యాణి 30: కల్యాణలక్ష్మి పథకం కింద ఆర్థిక సాయం పొందుతున్న లబ్ధిదారులకు తులం బంగారం అందించాలని ఆసిఫాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోవ లక్ష్మి డిమాండ్ చేశారు. శుక్రవారం తిర్యాణి మండల పరిషత్ కార్యాలయంలో 30 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలనే ఉద్దేశంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను విశ్వసించి ప్రజలు ఓట్లు వేశారని, అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఆ హామీలను అమలు చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. తులం బంగారం హామీని విస్మరించడం సరికాదన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోతే ప్రజలతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఆరు గ్యారంటీలను పూర్తిస్థాయిలో అమలు చేసే వరకు ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో నాగేశ్, పీఏసీఎస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్, బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు హనుమాండ్ల జగదీష్, బీఆర్ఎస్ నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆదివాసీల హక్కులను గౌరవించాలి.. అడవుల సంరక్షణ అందరి బాధ్యత

: డి,ఎఫ్,ఓ బాలమణి



జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి అక్టోబర్ 30: కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని అటవీ శాఖ జిల్లా కార్యాలయంలో డీ,ఎఫ్,ఓ బాలమణి ఆదివాసీ హక్కుల పోరాట సమితి 'తుడుందెబ్బ' ముఖ్య నాయకుల ప్రత్యేక సమావేశం సౌహార్ద వాతావరణంలో జరిగింది. ఏజెన్సీ ప్రాంతాల్లో అటవీ శాఖ నిబంధనలు, ఆదివాసీల హక్కులు, క్షేత్రస్థాయి సమస్యలు, అటవీ సంరక్షణపై సుదీర్ఘంగా చర్చించారు.ఆదివాసీల చట్టాలను గౌరవించాలి: తుడుందెబ్బఈ సందర్భంగా తుడుందెబ్బ నాయకులు మాట్లాడుతూ..ఏజెన్సీ ప్రాంతాలలో అటవీ శాఖ అధికారులు 1/70 చట్టం, పెసా (పజుూూ) చట్ట నిబంధనలను తప్పనిసరిగా గౌరవించాలి.ఆదివాసీ గ్రామాలలో సీసీ రోడ్లు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను నిబంధనల పేరిట అడ్డుకోవద్దు.తరతరాలుగా అడవులను కాపాడుతున్న ఆదివాసీలను వేధించవద్దు. సంస్కృతి, సాంప్రదాయ పండుగల పూజా కార్యక్రమాలకు అవసరమైన కట్టెలు తెచ్చుకునే విషయంలో ఇబ్బంది పెట్టవద్దు.ఏజెన్సీ పరిధిలోని అటవీ శాఖ నియామకాలు, కాంట్రాక్టు పనుల్లో స్థానిక ఏజెన్సీ ఆదివాసీలకే ప్రాధాన్యత కల్పించాలి.ఆదివాసీలకు అన్యాయం జరగనంత కాలం అటవీ పరిరక్షణలో అటవీ శాఖకు సంపూర్ణ సహకారం అందిస్తామని స్పష్టం చేశారు.సాంప్రదాయాలకు అడ్డంకులు ఉండవు,డీ,ఎఫ్,ఓతుడుందెబ్బ నాయకుల విజ్ఞప్తులపై డి,ఎఫ్,ఓ బాలమణి సానుకూలంగా స్పందిస్తూ..ఆదివాసీల సంస్కృతి, పండుగల విశిష్టత తమకు తెలుసని, దైవ కార్యక్రమాలకు అవసరమైన కట్టెలకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు.వెదురు బొంగులను శాస్త్రీయ పద్ధతిలో కత్తిరించడం వల్ల నాలుగు రెట్లు ఉత్పత్తులు పెరుగుతాయని, నిర్దేశిత పరిమితి మేరకే జరగాలని సూచించారు.అటవీ సంపదను వ్యాపార కార్యకలాపాలకు తరలించే వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.క్షేత్రస్థాయిలో సిబ్బంది వల్ల ఇబ్బందులు తలెత్తితే తక్షణమే తనకు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వాలని, విచారణ చేపట్టి న్యాయం చేస్తామన్నారు.ఈ సమావేశంలో తుడుందెబ్బ జాతీయ అధ్యక్షులు కోట్నాక విజయ్ కుమార్, జిల్లా అధ్యక్షులు కోవ విజయ్ కుమార్, ముఖ్య సలహాదారు కనక ప్రభాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెందోర్ మారుతీ, ఉపాధ్యక్షులు కొట్నక రాంశావ్, వెడ్మ భగవంత్ రావ్, జిల్లా కార్యదర్శి సిడాం నాగోరావు, లింగాపూర్ మండల అధ్యక్షులు పెంధోర్ ప్రకాష్, తీర్యాణి మండల విద్యార్థి సంఘం అధ్యక్షులు రాయ్ సిడాం జంగు, నాయకులు ఆడె సోమేష్, మడావి పురుషోత్తం, కోట్నాక వినేష్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యాసంస్థలు, ఆసుపత్రులలో

సౌకర్యాల మెరుగుదలకు ప్రత్యేక చర్యలు

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



జననినాదం,మంచిర్యాల ప్రతినిధి అక్టోబర్ 30: జిల్లాలోని ప్రభుత్వ విద్యాసంస్థలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఇతర ప్రభుత్వ కార్యాలయాలను సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని దండేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలను మండల తహసిల్దార్ రోహిత్ దేశ్ పాండే, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్ లతో కలిసి సందర్శించి కళాశాల భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అసంపూర్తిగా ఉన్న భవన నిర్మాణ పనులను టెండర్ ప్రక్రియ ద్వారా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని, పనులను త్వరితగతిన పూర్తిచేసి జూనియర్ కళాశాలకు భవనాన్ని అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. కళాశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి 10వ తరగతి విద్యార్థులకు స్వయంగా గణిత పాఠ్యాంశాలను బోధించి, విద్యార్థుల అభ్యసన స్థాయిని పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు, రిజిస్టర్లు, పడకలు, రోగులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య, ప్రైవేట్ ఆసువత్రులలో ప్రసవాలు చేయించుకోవడానికి గల కారణాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందించి గర్భిణులు ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటిస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. మండల తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూ భారతి, రెవెన్యూ సంబంధిత పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై తహసిల్దార్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండలంలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై మండల పరిషత్ అభివృద్ధి అధికారిని వివరాలు అడిగి నిర్మాణ పనులు వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం జన్నారం మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను సందర్శించి నిర్మాణంలో ఉన్న ప్రహరీ గోడ పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు, విద్యార్థుల సంఖ్య, వారికి అందిస్తున్న సౌకర్యాలు, భోజన మెనూ అమలును పరిశీలించారు. విద్యార్థులకు నిర్ణీత మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి నిర్మాణంలో ఉన్న అదనపు గదుల పనులను పరిశీలించారు. పనులు దాదాపు పూర్తయ్యే దశలో ఉన్నందున మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. విద్యార్థినులకు మెనూ ప్రకారం నకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని, విద్యార్థుల ఆరోగ్య పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. నిర్మాణంలో ఉన్న భోజనశాల పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్య సేవలు, రోగులకు అందుతున్న చికిత్స, ఆసుపత్రి నిర్వహణను పరిశీలించారు. జిల్లాలో డెంగ్యూ కేసులు నమోదైన గ్రామాల వివరాలను సేకరించి, సంబంధిత ప్రాంతాలలో నీటి నమూనాలను పరీక్షించాలని వైద్యాధికారులను ఆదేశించారు. దోమల వృద్ధికి కారణమయ్యే నీటి నిల్వలను గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వారానికొకసారి / కనీసం నెలకు ఒకసారి ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి తహసిల్దార్ జి. బక్కయ్య, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఉమర్ షరీఫ్ లతో కలిసి భూ భారతి దరఖాస్తుల పరిష్కారం, పెండింగ్ రెవెన్యూ సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతి, వివిధ దశలలో ఉన్న ఇండ్ల వివరాలు, పారిశుధ్య కార్యక్రమాల అమలుపై సమీక్షించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఉచితంగా ఇసుకను అందిస్తుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నిబంధనల ప్రకారం నిర్ణీత విస్తీర్ణంలో ఇండ్లు నిర్మించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పంటలే వద్దంటే.. సీఎంగా ఎందుకు..?

- **పంటలు వేయొద్దన్న సీఏంపై కవిత విమర్శలు**
- **బీఆర్ఎస్ గర్జన కాదు.. తర్జన భర్జన**
- **కొత్త శక్తిగా ప్రజల ముందుకు వస్తున్నాం**
- **ఉచిత విద్య,వైద్యానికి ప్రాధాన్యత**
- **పదేళ్ల పాలనపై బీఆర్ఎస్‌కు సూటి ప్రశ్నలు**



జననినాదం,ఇంద్రవెల్లి 30: ఇంద్రవెల్లి సభ వేదికగా టీఆర్ఎస్ చీఫ్ కవిత రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. పంటలు వేయొద్దని చెప్పే ముఖ్యమంత్రికి ఆ పదవిలో కొనసాగే అర్హత ఏమిటని ప్రశ్నించారు. రైతుల ప్రయోజనాలను కాపాడాల్సిన ప్రభుత్వం సాగుకు ప్రోత్సాహం ఇవ్వాలని, రైతులను ఇబ్బందులకు గురిచేయకూడదని వ్యాఖ్యానించారు. తాము కొత్త శక్తిగా ప్రజల ముందుకు వస్తున్నామని, ఉచిత విద్య, వైద్యానికి ప్రాధాన్యత ఇస్తామని ప్రకటించారు. బీఆర్ఎస్ నిర్వహిస్తున్న రైతు గర్జనపై స్పందిస్తూ అది గర్జన కాదని, తర్జన భర్జన అని విమర్శించారు. పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఆదిలాబాద్ జిల్లాకు ఏం చేసిందో సమాధానం చెప్పాలని కేటీఆర్ ను సూటిగా ప్రశ్నించారు.

బీఆర్ఎస్ అవినీతిపై సమాధానం చెప్పాలి..

గత పదేళ్లలో బీఆర్ఎస్ పార్టీ యూనివర్సిటీ, ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటు చేయలేదని, సీసీఐని ఎందుకు పునరుద్ధరించలేదని, చక్కెర పరిశ్రమను ఎందుకు తెరిపించలేదని బీఆర్ఎస్ నేతలను కవిత నిలదీశారు. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టును ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నిస్తూ, ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని రైతు గర్జన సభలు నిర్వహిస్తున్నారని వ్యాఖ్యానించారు.



చనాకా కొరాటా ప్రాజెక్టు వ్యయంపై కూడా ప్రశ్నలు సంధించారు. రూ.300 కోట్లతో ప్రారంభించిన ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.2,100 కోట్లకు ఎలా పెరిగిందని, అదనంగా పెరిగిన రూ.1,700 కోట్లు ఎవరికి వెళ్లాయని ప్రశ్నించారు. జోగు రామన్నకు వెళ్లాయా? ఇంద్రకరణ్ రెడ్డికి వెళ్ళయా..? బీఆర్ఎస్ ఖాతాలోకి చేరాయా? అంటూ వ్యాఖ్యానించారు. ఈ వ్యవహారంపై కేటీఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జిల్లాలో టెక్స్‌టైల్ పార్కు ఎందుకు ఏర్పాటు చేయలేదని, యువతకు ఉద్యోగాలు ఎందుకు కల్పించలేదని ప్రశ్నించారు.


ఆదివాసీలకు సాగునీరు ఎప్పుడు..?

ఆదివాసీ ప్రాంతాల అభివృద్ధి, సాగునీటి సమస్యలను కవిత ప్రస్తావించారు. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టును ఎప్పుడు నిర్మిస్తారో ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. చెన్నూరు నియోజకవర్గంలో మంత్రి ఉన్నప్పటికీ కేవలం పది వేల ఎకరాలకే సాగునీరు అందుతోందని విమర్శించారు. మంచిర్యాల ఎమ్మెల్యేపైనా విమర్శలు చేశారు. బీజేపీ మతాలు, కులాల మధ్య పంచాయతీలు పెట్టడం తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని ఆరోపించారు.

విద్యావంతులకే ఎమ్మెల్సీ అవకాశాలు..

తమ పార్టీ పాంచజన్య సూత్రాలను పాటిస్తుందని కవిత పేర్కొన్నారు. శ్రీకాంత్ గౌడ్, ఆకాష్ వంటి సామాన్యులు, విద్యావంతులకే ఎమ్మెల్సీ టికెట్లు ఇస్తున్నామని తెలిపారు. తమది మాటలు చెప్పే పార్టీ కాదని, చేతల్లో చేసి చూపించే పార్టీ అని వ్యాఖ్యానించారు. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రాంటాల సుహాసిని మనోజ్ రావు పాఠశాల సందర్శన



హుజురాబాద్ టౌన్, అక్టోబర్ 30: హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని మనోజ్ రావు ఖజ క్యాంపులో ఎంజేపీ గర్ల్స్ పాఠశాలను సందర్శించి, విద్యార్థులతో మాట్లాడి వారి బాగోగులు, విద్యా సదుపాయాలు, భోజన వసతులు సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ సునీత బాబు, తాళ్ల పెల్లి రమేష్, వెన్నెల నవీన్, మొగిలి, మహమ్మద్ ఖలీద్, పుణ్య బాబు, భాస్కర్, స్వరూప తిరుపతి, కో ఆప్షన్ సభ్యులు జమదగ్ని, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నాన్నంటే ఎన్నటికీ అర్థం కాని..

ఓ ఎమోషన్..!

నాన్న కి ప్రేమతో..

మనం ఈ భూమి మీద జీవం పోసుకున్నామంటే దానికి సూత్రధారులు అమ్మ, నాన్నే. ఒకరు తొమ్మిది నెలలు భారం మోస్తే, మరొకరు జీవితాంతం బాధ్యత వహిస్తారు. భారం కష్టం అందరూ చెప్తారు కానీ బాధ్యత వెనక ఉన్న ఒక తండ్రి ఆవేదన కోసం చాలా తక్కువ గా చర్చిస్తారు అందరూ అమ్మ కోసమే మాట్లాడతారు అమ్మ ఎన్నో కష్టాలు పడి పెంచింది, పెద్ద చేసింది అని. వాస్తవమే తల్లి పడిన కష్టాన్ని వెల కట్టలేం, వర్ణనాతీతం అది. అలానే నాన్న పడిన కష్టం కూడా మాటల్లో చెప్పలేనిది. నాన్న కష్టం కోసం మాట్లాడేవారు, పట్టించుకునే వారు చాలా అరుదుగా కనిపిస్తారు. అమ్మ జన్మనిస్తే, ఆ జన్మకి సార్థకత నాన్న వల్ల వస్తుంది. నిరంతరం మన వెనకాల ఉండి, మనందర్ని గెలిపించి, ఆ ఘనత కూడా తీసుకోని పెద్ద మనసు గల ఒకే ఒక వ్యక్తి నాన్న. పగలు కళ్ళు తెరిచిన దగ్గరనుండి మళ్ళీ నిద్ర పోయే వరకు ప్రతి క్షణం నా భార్య, నా పిల్లలు, నా ఇల్లు అని ఎండా వాన, పగలు రాత్రి అన్న తేడా లేకుండా కష్టపడి డబ్బులు సంపాదించేది నాన్న. తనకంటూ ఏ స్వార్థం లేకుండా తాను ఒక పూట పస్తు ఉండి అయినా సమయానికి అన్ని చేకూర్చేది నాన్న మాత్రమే. వంట్లో నలత గా ఉన్నా, ఒక్క రోజు పనికి వెళ్లకపోతే నా పిల్లలు ఆడిగినవి ఇవ్వలేకపోతానేమో అన్న భయంతో, ఓపిక తెచ్చుకుని పనికి వెళ్ళిపోతాడు నాన్న. నాన్న అంటేనే పౌరుషం. అమ్మలా కొన్ని విషయాల్లో జాలిపడి పోయే రకం కాదు. ఆ కఠినత్వం, ఆ రౌద్రం తన బిడ్డ భవిష్యత్తు బాగుండాలని మాత్రమే. ఏడవడం మగవారి లక్షణం కాదని అనేస్తాం. ఏం మగవారికి మనసు లేదా? వారికి బాధ వేయదా?. ఏ బాధనైనా గుండెల్లో నింపుకుని బయట గంభీరంగా కనపడతారు నాన్న. తాను బాధపడుతున్నాడని ఎప్పుడూ పక్కనున్న భార్య కి కూడా తెలియనివ్వడు తను బాధపడుతుంది అని, అంత కోమలమైన మనస్సు ఆయనది. కొడుకు తండ్రి పౌరుషం అయితే, కూతురు తండ్రి నమ్మకం. నాన్న నమ్మకాన్ని కూతురు ఎప్పుడూ కాపాడుతుంది అన్న నమ్మకం తో, పుట్టిన దగ్గర నుండి చివరి వరకు గుండెల్లో దాచుకుంటాడు. కొడుకు వంశాభివృద్ధి కి కారకుడు, ఎప్పుడూ తండ్రి తోనే ఉంటాడు. కొడుకు తన కన్నా పది అడుగులు ఎత్తుకి ఎదగాలని నిరంతరం శ్రమిస్తాడు. తన కన్నా ఎత్తుగా ఎదిగిన కొడుకుని చూసి అందరికన్నా ఎక్కువ గర్వ పడేది, ఆనంద పడేది తండ్రి మాత్రమే. ఆ రోజు కోసమే తన జీవితం ధార పోసేస్తాడు. ప్రస్తుత సమాజంలో కొడుకు తన భాద్యత మరిచిపోయనా, నా కొడుకు ఎక్కడున్నా పిల్ల పాపలతో, సుఖంగా ఆరోగ్యంగా ఉండాలని ప్రతి రోజు దేవుడ్ని మనసులో కోరుకుంటూనే ఉంటాడు. ప్రపంచమంతా నీకు వ్యతిరేకంగా వున్నప్పుడు, నేనున్నాను అని వెనక నిలుచునేది నాన్న ఒక్కరే. నువ్వు గెలిచినప్పుడు పది మందికి గర్వంగా చెప్పుకుని ఆనందపడేది నాన్న ఒక్కరే. కోపంగా మాట్లాడితే నాన్నకి ప్రేమగా మాట్లాడడం రాదని అనుకున్నా, మౌనంగా మాట్లాడకుండా కూర్చుంటే , మాతో మాటలు ఆడడం ఆయనకి ఇష్టం లేదని అని అనుకున్నా, ఒక బిడ్డకి నాన్న మనసు, తను తండ్రి అయినప్పుడే అర్థం అవుతుంది. ఆకోపం వెనక ఉన్న నీ ప్రేమ, ఆ మౌనం వెనక ఉన్న నీ భావం, అతి చనువుగా ఉంటే మేము మీ మాట వినకుండా గారాబం ఎక్కువైపోతుందని ఆ ప్రవర్తన కి అంతరార్థం అని , అది మేము అనుభవిస్తేగాని అర్థం కాలేదు మాకు. తీసే ప్రతి ఊపిరి నీ భిక్షే నాన్న, ఏం చేయను నీ రుణం తీర్చుకోవడానికి . అమ్మలా మనసులో భావాలు వ్యక్తపరచలేరు, గంభీరత్వం అతని నైజం కనుక. పిల్లలుగా ఆయన్ని అర్థం చేసుకోవడం మన ధర్మం. నాన్నకు గుప్పెడంత నమ్మకం, ఎప్పుడూ మీరు అందరికన్నా గొప్పే నాన్న అన్న భరోసా ఇస్తే చాలు, ఆయన జీవితాంతం సంతోషంగా ఉండడానికి. ఎప్పుడూ మదర్స్ డే కి ప్రాధాన్యత ఇచ్చేవాళ్ళు మెల్లగా నాన్న ని కూడా అభిమానించడం మొదలుపెట్టేరని అర్థమౌతోంది. ఈ ఒక్కరోజే కాక ప్రతి రోజు ఆయన గొప్పతనాన్ని గుర్తు చేసుకోగలిగితే అదే ఆయనకి మనం ఇచ్చే గౌరవం, మర్యాద. అమ్మా,పిల్లలూ ఒక్కటౌతుంటారు ఈ సృష్టిలో. నాన్న ఎప్పుడూ తుంటరివాడే, అమ్మమాత్రమే తరుచూ మంచిది అవుతూ ఉంటుంది, పిల్లల దృష్టిలో.కని,పెంచటం అమ్మేఅన్నట్లు కనిపిస్తుంది,నాన్నబాధ్యత ఏమీ లేనట్లు అనిపిస్తుంది.కనటం అమ్మేఅయినా కలలుకనటం నాన్న పనేనని ఎంతమంది పిల్లలకు అర్థమౌతుంది?పెంచటం అమ్మే అయినా బాధ్యతెరిగి పెరగటం నాన్నవల్లేనని,కొంతమంది పిల్లలకే బోధవడుతుంది. సేవచేయటం అమ్మవంతు,నరిచేయటం నాన్నతంతు.అమ్మకు ఎప్పుడూ పిల్లలలోని గుణాలే కనబడుతాయి, నాన్నకు మాత్రం పిల్లలలోని గుణాలతోపాటు దోషాలుకూడా కనబడుతాయి. ప్రేమించటం అమ్మవంతు అయితే, దీవించటం నాన్నవంతు.ఆకలితీర్చటం అమ్మవంతు అయితే, ఆశలుతీర్చటం నాన్నవంతు. అమ్మప్రేమ అనుక్షణం బహిర్గతమౌతుంటుంది,నాన్నదీవెన ప్రతిక్షణం అంతర్గతంగానే ఉంటుంది.అమ్మగుండెలో పిల్లల సుఖానికి సంబంధించిన ఆలోచనే ఉంటుంది. నాన్నగుండెలో పిల్లల క్షేమానికి అనుబంధించిన ఆవేదనే ఉంటుంది.అమ్మఆరాటాన్ని కన్నీళ్లు చెపుతాయి, నాన్ననిత్రుతని కళ్ళు మాత్రమె చెపుతాయి. కనిపించే ఆరాటం అమ్మది,కనిపించని పోరాటం నాన్నది.అమ్మకి లైకులెక్కువ,నాన్నకి షాకులెక్కువ.అమ్మ ఏడవటం కనిపిస్తుంది,నాన్నఎద చెరువవటం కనిపించదు.గుర్తింపు తెచ్చుకున్న దేవత అమ్మ,గుర్తింపు పొందలేని దేవుడు నాన్న.పిల్లల జీవితానికి అమ్మ ఒకకళ అయితే,నాన్న తళతళ.కనిపించే దేవత అమ్మ అయితే, కనపడని దేవుడు నాన్న.పిల్లల ఓట్లే అమ్మకు ఆస్తి, నాన్నకు మాత్రం అన్నీ నాస్తి. ఒక మంచి జీవితం ఇచ్చిన నాన్న గారికి రుణం తీర్చుకోలేం ఇది ప్రపంచానికి ఆయన మా నాన్నగారు గా కాక మేమంతా ఆయన పిల్లలు గానే పరిచయం అది ప్రతిఒక్కరి పూర్వజన్మ సుకృతం.

చామంతి పూలతో లాభాల బాట..

నిజామాబాద్, : మారుతున్న కాలానికి అనుగుణంగా, సంప్రదాయ పంటల సాగుతో నష్టాలను చవిచూస్తున్న రైతులు ప్రత్యామ్నాయ, లాభసాటి పంటల వైపు మళ్లుతున్నారు. ఈ కోవలోనే అనంతపురం జిల్లా నార్పల మండలం వెంకటాం గ్రామానికి చెందిన రైతు రఫీ చామంతి పూల సాగులో అనూహ్య విజయం సాధిస్తున్నారు. మార్కెట్ అవసరాలను, పండగల డిమాండ్‌ను అర్థం చేసుకుని వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవచ్చని ఆయన నిరూపిస్తున్నారు. రైతు రఫీ తనకున్న ఆరు ఎకరాల వ్యవసాయ క్షేత్రాన్ని రెండు ఎకరాల చొప్పున మూడు భాగాలుగా విభజించారు. ప్రతి విభాగంలో విడతల వారీగా వివిధ రకాల చామంతి పూలను నాటారు. సాధారణంగా చామంతి సాగును జూన్–జులై నెలల్లో ప్రారంభిస్తారు. దీనివల్ల శీతాకాలంలో, కార్తీక మాసం, పెళ్లిళ్ల సీజన్‌లో అధిక దిగుబడులు వస్తాయి. అయితే రఫీ దసరా, దీపావళి, సంక్రాంతి వంటి ప్రధాన పండగల సీజన్‌ను లక్ష్యంగా చేసుకుని ముందుగానే మొక్కలు నాటారు. దీనివల్ల పండగల సమయంలో పూలకు అధిక గిరాకీ, మంచి ధర లభిస్తున్నాయి.ప్రస్తుతం ఆయన పొలంలో బుల్లెట్ (తెలుపు, పసుపు రకాలు), ఐశ్వర్య, ముస్కిన్ వైట్, పేపర్ ఎల్లో, పేపర్ వైట్, పూర్ణిమా ఎల్లో, పూర్ణిమా వైట్ వంటి వివిధ రకాల చామంతులు సాగవుతున్నాయి. బెంగళూరు, హైదరాబాద్, తెలంగాణ ప్రాంతాల నుండి ఒక్కో మొక్కను రూ. 1.50 చొప్పున కొనుగోలు చేసి, రవాణా, నాటడానికి కలిపి రూ. 2 ఖర్చు అయ్యిందని రఫీ తెలిపారు. వేసవిలో అధిక ఉష్ణోగ్రతల కారణంగా రాత్రి 12 గంటల నుంచి తెల్లవారుజామున 4 గంటల వరకు కూలీలను పెట్టి మొక్కలను నాటించారు. మొక్కకు మొక్కకు మధ్య ఒక అడుగు దూరం ఉండేలా జాగ్రత్త పడ్డారు. మొక్కలు నాటిన ఐదు నెలలకు దిగుబడి ప్రారంభమవుతుంది. సాగులో భాగంగా ఎరువులు, పురుగుమందుల వాడకంలో రఫీ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. మొదట డీఏపీ, ఆ తర్వాత ట్రిపుల్ 8, ట్రిపుల్ 28 వంటి ఎరువులను ఉపయోగిస్తారు. డ్రిప్ ద్వారా 13-45-13, 12-0-61 వంటి వాటిని అందిస్తూ, మధ్యమధ్యలో న్యూట్రియెంట్స్, ఫార్ములా 6, హ్యూమిక్ పౌడర్ వంటి వాటిని కూడా వాడుతున్నారు. చామంతి పూలకు సాధారణంగా మొగ్గ వచ్చే వరకు తెగుళ్లు పెద్దగా రావు, కానీ మొగ్గ వచ్చిన తర్వాత పురుగులు, తెగుళ్ల బెడద ఎక్కువగా ఉంటుందని, వాటి నివారణకు అవసరమైన మందులను వాడుతున్నామని రఫీ వివరించారు.చామంతి పూల కోత సుమారు రెండు నెలల పాటు నిరంతరం కొనసాగుతుంది, ఆ తర్వాత మూడో నెలలో దిగుబడి కాస్త తగ్గుతుంది. మొదటి కోతలోనే రెండు ఎకరాల నుంచి ఒక టన్ను పూలు వచ్చాయని, కిలో రూ. 200 చొప్పున రూ. 2 లక్షల ఆదాయం వచ్చిందని రఫీ తెలిపారు. మొత్తం పెట్టుబడి మొక్కలు నాటినప్పటి నుంచి రూ. 2.25 లక్షలు అయ్యిందని, మొదటి కోతతో పెట్టుబడి వెనక్కి వచ్చి, రెండో కోత నుంచి లాభాలు వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మార్కెటింగ్ విషయానికొస్తే, ఉదయం కోసిన



పూలను అనంతపురం మార్కెట్‌కు, సాయంత్రం కోసిన పూలను బెంగళూరు, చెన్నై, మైసూరు వంటి పెద్ద నగరాలకు పంపిస్తారు. వ్యాపారులు స్వయంగా పొలానికి వచ్చి పూలను కొనుగోలు చేయడం వల్ల రవాణా ఖర్చులు తగ్గుతాయని తెలిపారు. నాణ్యత ఆధారంగా ధరలు మారుతాయని, మొదటి నాణ్యత పూలకు రూ. 275, రెండో నాణ్యతకు రూ. 150, మూడో నాణ్యతకు రూ. 100 వరకు ధర లభిస్తుందని వివరించారు. ఏ పంట అయినా సరే, నాణ్యత ఉంటేనే లాభాలు వస్తాయని, లేకపోతే పంట వ్యర్థమని రఫీ స్పష్టం చేస్తున్నారు. ఎప్పుడూ ఒకే పంట వేయకుండా, వినూత్నంగా ఆలోచిస్తూ, మార్కెట్‌కు అనుగుణంగా పంటలను ఎంచుకుంటే లాభాలు వాటంతట అవే వస్తాయని రైతు రఫీ తన అనుభవంతో నిరూపిస్తున్నారు.

మద్దూరును కరువు మండలంగా ప్రకటించాలి..

మండల సభను బహిష్కరించిన సర్పంచులు

మద్దూరు (ధూళిమిట్ట): సిద్దిపేట జిల్లా మద్దూరు మండలాన్ని ప్రభుత్వం కరువు మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ వివిధ గ్రామాల సర్పంచులు మండల సభను బహిష్కరించారు. సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు శనిగరం సత్యనారాయణ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం ఎదుట సర్పంచులు బైఠాయించి నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ మండల అధికారుల నిర్లక్ష్యం వల్లనే మద్దూరును కరువు మండలంగా ప్రకటించలేదని విమర్శించారు. దీనికి అధికారులే బాధ్యత వహించాలని కోరారు. తీవ్ర వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొంటున్న మద్దూరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించకపోవడం శోచనీయం అన్నారు. గ్రామాల్లో చెరువులు కుంటలు పూర్తిస్థాయిలో ఎండిపోవడం వల్ల నీళ్లు లేక సరిగా కరెంటు రాక పంటలు ఎండిపోయాయని తెలిపారు. పంటలు ఎండిపోవడంతో రైతులు ఆర్థికంగా నష్టపోయి అప్పుల పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. మద్దూరు మండలాన్ని కరువు మండలం గా ప్రకటించినం తవరకు ప్రభుత్వ కార్యక్రమాలకు సర్పంచులమంతా



దూరంగా ఉంటామన్నారు. అదేవిధంగా కరువు మండలంగా ప్రకటించేంతవరకు వివిధ రూపాలలో ఆందోళన కార్యక్రమాలను చేపడతా మని హెచ్చరించారు. అనంతరం ఆందోళన చేస్తున్న సర్పంచులకు ఎస్సై మమ్మద్ ఆసిఫ్ నచ్చజెప్పి విరమిం పజేశారు. అదేవిధంగా ఎంపీడీవో శ్రీనివాస్ ఆందోళన విరమించాలని సర్పంచులకు విజ్ఞప్తి చేశారు.దీంతో సర్పంచులు తమ ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు దామెర మల్లేశం, నీరటి శ్రీనివాస్, ఇట్టబోయిన కనకచంద్రం, కాసర్ల రేణుక కనకరాజు, గడిపే మౌనిక అనిల్ కుమార్, జక్కుల లింగమ్మ కనకయ్య, కర్నె సునీత మనోహర్, బీజేపీ మండల అధ్యక్షుడు మోకు ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

'పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలి'

మాల్, అక్టోబర్ 30 : గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పట్టభద్రులందరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ నాయకుడు నట్వ గిరిధర్ కోరారు. శుక్రవారం చింతపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గిరిధర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వరంగల్–ఖమ్మం–నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ పరిధిలో ఓటు హక్కు పొందేందుకు అర్హత కలిగిన పట్టభద్రులు తమ పేర్లను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. చింతపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న అర్హులైన పట్టభద్రులకు ఎమ్మెల్సీ ఓటు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించడంతో పాటు, ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు అయ్యేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని తెలిపారు. పట్టభద్రుల సౌకర్యార్థం చింతపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఉచితంగా ఓటరు నమోదు కార్యక్రమం చేపడుతున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు లింగంపల్లి భాస్కర్, కొలుకులపల్లి కొండల్, నల్ల శంకర్, ఎండీ ఫయాజ్, సిద్ధే స్వామి, సల్మాన్ పాల్గొన్నారు.

అతిగా ఫోన్ మాట్లాడుతోందని..

బిడ్డను గొంతుపిసికి చంపిన తల్లి..!



షాద్‌నగర్ : బిడ్డ అతిగా ఫోన్ మాట్లాడుతోందని, తాను చెప్పిన మాట వినడం లేదని ఓ తల్లి ఆమెను దారుణంగా గొంతుపిసికి చంపేసింది. ఈ ఘటన షాద్‌నగర్ ఏరియాలోగల కొత్తూరు మున్సిపాలిటీలో చోటుచేసుకుంది. షాద్‌నగర్ డీసీపీశిరీష వెల్లడించిన వివరాల ప్రకా రం.. మున్సిపాలిటీలోనిహనుమాన్ కాలనీలోనివాసం ఉండే ఆటోడ్రైవర్ ముయ్యడి రాజు, విజయలక్ష్మి దంపతులకు ముగ్గురు కుమార్తెలు. పెద్ద కుమార్తె సువర్చల (14) స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతోంది. ముయ్యడి రాజు భార్య కల్లుకు బానిసైంది. ఈ క్రమంలో కల్లు తాగవద్దన్న కుమార్తె సువర్చలతో నిత్యం గొడవ పడేది. ఈ నెల 27న సాయంత్రం మరోమారు వీరి మధ్య గొడవ జరిగింది. ఈ క్రమంలో ఆగ్రహంతో ఊగిపోయిన తల్లి కుమార్తెను గొంతుపిసికి చంపేసింది. అనంతరం ఈ హత్యను ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు బాలిక మెడకు చీర చుట్టింది. తర్వాత భర్తకు ఫోన్ చేసి రప్పించింది. బాలికను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఇటీవలే బాలిక పుష్పవతి కావడంతో కడుపునొప్పి భరించలేక బలవన్మరణానికి పాల్పడి ఉంటుందని తండ్రి రాజు భావించాడు. అయితే రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులకు బాలిక కడుపునొప్పితో కాదు, ఊపిరాడక చనిపోయిందని పోస్టుమార్టం రిపోర్టులో తెలిసింది. దాంతో వారు తల్లిని అనుమానించి తమదైన శైలిలో ప్రశ్నించారు. దాంతో నిందితురాలు నేరం అంగీకరించింది. ఫోన్ అతిగా మాట్లాడుతోందని, చెప్పిన మాట వినట్లేదని, అందుకే చంపేశానని చెప్పింది.

అక్రమ నిర్మాణాలపై మంత్రి రికమెండేషన్ ఉంటేనే చర్యలు తీసుకోరా?

చెన్నూరు టౌన్ ప్లానింగ్ అధికారి వ్యాఖ్యలతో రాజకీయ వర్గాల్లో చర్చ!



చెన్నూరు: అక్టోబర్ 30: నేటి ఇజం: మున్సిపాలిటీలో నేడు నిర్వహించిన సాధారణ కౌన్సిల్ సమావేశంలో అక్రమ నిర్మాణాల వ్యవహారం చర్చకు వచ్చింది. ఈ సందర్భంగా 7వ వార్డు కౌన్సిలర్ కొప్పుల ప్రభాకర్ అక్రమ నిర్మాణాలపై అధికారులను ప్రశ్నించారు. దీనికి స్పందించిన చెన్నూరు టౌన్ ప్లానింగ్ అధికారి.. మంత్రి రికమెండేషన్ ఉంటేనే అక్రమ నిర్మాణాలను వదిలేస్తున్నట్లు పేర్కొన్నారని సమాచారం.అధికారి చేసినట్లు చెబుతున్న ఈ వ్యాఖ్యలు ఇప్పుడు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. అక్రమ నిర్మాణాల విషయంలో మంత్రి సిఫార్సుల మేరకే అధికారులు వ్యవహరిస్తు న్నారా? మంత్రి సిఫార్సు ఉంటే అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసు కోరా? అనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. పట్టణంలో అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ అధికారులు నిబంధనల ప్రకారం పారదర్శకంగా వ్యవహరించాలని స్థానికులు కోరుతున్నారు.ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు స్పందించి వాస్తవాలను వెల్లడిం చాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

ఉపాధి హామీ లక్ష్యాల సాధనలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు: కలెక్టర్ సత్య ప్రసాద్



పెగడపల్లి: గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో మండల స్థాయి, గ్రామ స్థాయి అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనులను వేగవంతం చేయడం తో పాటుగా జాబ్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి నిరంతరం ఉపాధి కల్పించాలని గ్రామాల్లో శాశ్వత ఆస్తుల సృష్టికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. రాబోయే జూన్,జులై నెల వరకు ఉపాధి హామీ పనుల నిర్వహణకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఉపాధి కల్పించేందుకు అదనపు పనులను గుర్తించి ముందస్తు అనుమతులు, మంజూరు పొందాలని సూచించారు. ఉపాధి హామీ పథకం కింద సోక్ పిట్స్,ఫాం పాండ్స్, నర్సరీ ల ఏర్పాటు లాంటి పనులను ప్రణాళిక బద్దంగా చేపట్టాలని ఉపాధి హామీ లక్ష్యాల సాధనలో ఎవరు నిర్లక్ష్యం చేసిన సహించేది లేదని హెచ్చరించారు. గ్రామ పంచాయతీలు ఆదాయ వనరులను పెంపొందించేందుకు పన్నుల వసూళ్ల పై దృష్టి పెట్టాలని కొన్ని మండలాల్లో పన్నుల వసూళ్లు ఆశించిన స్థాయిలో లేవని అసంతృప్తి వ్యక్తం చేస్తూ వచ్చే మార్చి నాటికి అన్ని మండలాల్లో పన్నుల వసూళ్లు నూటికి నూరు శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. పన్నుల వసూళ్ల వివరాలను ఆన్లైన్ లో నమోదు చేయాలని ఆన్లైన్ లో నమోదు అయిన రికార్డులనే ప్రామాణికంగా తీసుకుంటామని స్పష్టం చేశారు. వీధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించే పంచాయతీ కార్యదర్శు లు, సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

అండర్-19 రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన తేజస్ విద్యార్థి

అభిషేక్ ను అభినందించిన కళాశాల చైర్మన్ సతీష్ రావు



కరీంనగర్ (అక్టోబర్ 30) : తేజస్ కళాశాలకు చెందిన విద్యార్థి కె.అభిషేక్ అండర్-19 రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికయ్యాడు. ఇటీవల కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన అండర్-19 క్రికెట్ సెలక్షన్స్‌లో అద్భుతమైన ప్రతిభ కనబరిచి అభిషేక్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు.ఈ నెల 31 నుంచి నవంబర్ 3వ తేదీ వరకు మహబూబ్‌నగర్‌లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీల్లో కరీంనగర్ జిల్లా జట్టు తరఫున అభిషేక్ ప్రాతినిధ్యం వహించనున్నాడు.ఈ సందర్భంగా అభిషేక్‌ను కళాశాల చైర్మన్ సతీష్ రావు,క్రికెట్ కోచ్ నరేన్,వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు అభినందించి,రాష్ట్రస్థాయి పోటీల్లో మరింత ప్రతిభ కనబరిచి విజయం సాధించాలని ఆకాంక్షించారు.

రక్తదానం - ప్రాణదానంతో సమానం!

కోటపల్లి పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో బాపు నాయక్ రక్తదానం



కోటపల్లి: అక్టోబర్ 30: కోటపల్లి పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ప్రతినిధి బాపు నాయక్ స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తదానం చేయడం ఎంతో సంతోషంగా, గర్వంగా ఉందని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా బాపు నాయక్ మాట్లాడుతూ.. రక్తదానం కేవలం దానం మాత్రమే కాదని, ఆపదలో ఉన్నవారి ప్రాణాలను కాపాడే మహోన్నత సేవ అని అన్నారు. మనం అందించే ఒక్క యూనిట్ రక్తం మరొకరికి ప్రాణదానం చేయగలదని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానంపై అవగాహన పెంచుకొని స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం రక్తదానం చేసినందుకు గుర్తింపుగా కోటపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ శ్రీ రాజశేఖర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు.ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించిన కోటపల్లి పోలీస్ శాఖకు బాపు నాయక్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

భద్రాచలం ఆలయ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి : కలెక్టర్ అంకిత్

– పనుల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారిగా డీఆర్ఓ పద్మావతి నియామకం

భద్రాద్రి కొత్తగూడెం. అక్టోబర్ 30 : భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ అభివృద్ధి పనుల పురోగతి, వివిధ శాఖల అనుమతులు, గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ అంకిత్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠతో కలిసి శుక్రవారం ఐడీఓసీ కార్యాలయంలో సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధి పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ, వివిధ శాఖల మధ్య సమన్వయం సాధించేందుకు ప్రత్యేక అధికారిగా జిల్లా రెవెన్యూ అధికారి వద్మావతిని నియమిస్తున్నట్లు తెలిపారు. నిర్దేశించిన లక్ష్యాల మేరకు పనులను వేగవంతం చేయాలని, అవసరమైన ప్రతిపాదనలు, అనుమతులను సంబంధిత శాఖల నుంచి త్వరితగతిన పొందాలని ఆదేశించారు. ఆలయ పునరుద్ధరణ, అభివృద్ధి పనులను ప్రణాళికాబ ద్ధంగా చేపట్టి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. చేపట్టిన పనుల పురోగతి, ఎదురవుతున్న సమస్యలు, నిధులు, అనుమతుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.పుష్కరాల నేపథ్యంలో ముందస్తు ప్రణాళికలు: గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని భద్రాచలంలోని పుష్కర ఘాట్ల అభివృద్ధి, విస్తరణతో పాటు భక్తులకు కల్పించాల్సిన సదుపాయాలపై సమీక్షించారు. పుష్కరాల సమయంలో పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున స్నానపు ప్రదేశాలు, రాకపోకలకు అనువైన మార్గాలు, భద్రత, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్ వంటి సదుపాయాలపై ముందస్తు ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఘాట్ల వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన పనులను గుర్తించి సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. రామాలయం నుంచి పుష్కర ఘాట్‌కు వెళ్లే మార్గంలో ఉన్న 47 ఇళ్ల తొలగింపునకు సంబంధించిన అంశాన్ని సమీక్షిస్తూ, ఆయా నిర్మాణాల వివరాలు,



విలువ అంచనాలు, నిర్వాసితులకు కల్పించాల్సిన పునరావాసం, పరిహారం (ఆర్ అండ్ ఆర్)పై చర్చిం చారు. బాధితులకు నిబంధనల ప్రకారం పునరావాసం, పరిహారం అందించేందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యం: భద్రాచలం బ్రిడ్జి నుండి పుష్కర ఘాట్ లకు రహదారి విస్తరణకు అవసరమైన భూమి, నిర్మాణాలు, భూసేకరణ అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమగ్ర నివేదిక రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. పుష్కర ఘాట్‌కు అనుసంధానంగా నాలుగు వరుసల రహదారి నిర్మాణానికి ప్రతిపాదన లు సిద్ధం చేయాలని, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి శాఖల అధికా రులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. పుష్కరాల సమయం లో భక్తులు, యాత్రికుల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. భద్రాచలంలో వీఐపీ, వీవీఐపీ అతిథి గృహాల నిర్మాణానికి అనువైన స్థలాలను గుర్తించాలని సూచించారు. అన్ని వసతులతో ఆరు సూట్లతో కూడిన అతిథి గృహ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, అధికారులు క్షేత్రస్థాయిలో స్థలాలను పరిశీలించి తగిన ప్రదేశాన్ని ఎంపిక చేయాలని తెలిపారు. అవసరమైన భూసేకరణ



ప్రక్రియను ప్రారంభించి, సంబంధిత శాఖల అనుమతులతో ప్రతిపాదనలను త్వరితగతిన ముందుకు తీసుకెళ్లాలని ఆదేశించారు.సమన్వయంతో గడువులోగా పనులు పూర్తి: గోదావరి పుష్కరాల నాటికి ఆలయం, ఘాట్లు, పట్టణ పరిసర ప్రాంతాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేసేలా శాఖల వారీగా కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ తెలిపారు. గత సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలు, అధికారులకు అప్పగించిన బాధ్యతలు, పనుల పురోగతికి సంబంధించిన మినిట్స్‌ను తప్పనిసరిగా నమోదు చేయాలని, తదుపరి సమీక్షలో వాటి ఆధారంగా పురోగతిని పరిశీలిస్తామని స్పష్టం చేశారు. పనుల అమలులో ఎదురయ్యే సమస్యలను వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి (సీపీఓ) సునీత, జిల్లా పంచాయతీ అధికారి అనూష, భద్రాచలం దేవస్థానం ఈఓ దామోదర్ రావు, ఆర్ అండ్ బి ఈఈ నాగేశ్వరరావు, భద్రాచలం తహసీల్దార్ రామ్ కుమార్, దుమ్ముగూడెం తహసీల్దార్ భగవాన్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ అధికారులు, వివిధ శాఖల ఇంజినీరింగ్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

సీసీసీ కార్నర్‌లో సులభ్ కాంప్లెక్స్ నిర్మాణానికి భూమిపూజ

30 ఏళ్ల ప్రజల కల నెరవేర్చిన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు

మేయర్ ధరణి మధుకర్ ఆధ్వర్యంలో భూమిపూజ కార్యక్రమం

మంచిర్యాల, సీసీసికార్నర్, అక్టోబర్ 30: మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 32వ డివిజన్ సీసీసీ కార్నర్ చౌరస్తా వద్ద ప్రయాణికులు, స్థానిక ప్రజలు, వ్యాపారస్తుల సౌకర్యార్థం నూతనంగా నిర్మించనున్న సులభ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధరణి మధుకర్ భూమిపూజ నిర్వహించారు. డిప్యూటీ మేయర్ సల్ల రమ్య మహేష్, మున్సిపల్ కమిషనర్ జి. అన్వేష్‌తో కలిసి ఆయన భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. సీసీసీ కార్నర్ చౌరస్తా మీదుగా ప్రతిరోజూ వేలాది మంది ప్రయాణిస్తున్నప్పటికీ, ఇక్కడ సులభ్ కాంప్లెక్స్ లేకపోవడంతో ప్రయాణికులు, వ్యాపారస్తులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమస్యను గుర్తించిన మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ప్రత్యేక చొరవ తీసుకున్నారని పేర్కొన్నారు.ఎమ్మెల్యే కృషితో జిల్లా కలెక్టర్ ద్వారా సింగరేణి సీఎండీ, స్థానిక అధికారులతో చర్చించి, ఇక్కడ ఉన్న హైటెన్షన్ విద్యుత్ టవర్‌ను తొలగించేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు సులభ్ కాంప్లెక్స్ నిర్మాణానికి మార్గం సుగమమైందన్నారు. దాదాపు 30 ఏళ్లుగా స్థానిక ప్రజలు, వ్యాపారస్తులు, ప్రయాణికులు ఎదురుచూస్తున్న కల నేడు



సాకారమవుతోందని హర్షం వ్యక్తం చేశారు.ఈ నిర్మాణానికి కృషి చేసిన ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, జిల్లా కలెక్టర్, సింగరేణి సీఎండీ, శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్, విద్యుత్ శాఖ అధికారులకు మేయర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాలకవర్గ కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ ఏఈ మధు, కాంగ్రెస్ పార్టీ డివిజన్ ఇన్‌చార్జీలు, నాయకులు, సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు, ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల ప్రతినిధులు, స్థానిక వర్తక వాణిజ్య సంఘాల నాయకులు, వ్యాపారస్తులు, కార్యకర్తలు, ప్రయాణికులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

స్వచ్ఛత మన బాధ్యత..

శ్రమదానం మన కర్తవ్యంజిల్లా కలెక్టర్, ఎస్పీ

యాదాద్రి: వ్యక్తిగత స్వచ్ఛతతో పాటు పరిసరాలస్వచ్ఛతకూడామన సామాజిక బాధ్యత అని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం భువనగిరి పట్టణంలోని చెరువు కట్ట పైన శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భువనగిరి పట్టణంలోని చెరువు కట్టపైన పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టి, చెత్తాచెదారాన్ని తొలగిస్తూ పరిసరాల పరిశుభ్రతకు తమ వంతు కృషి చేశారు. ప్రజలకు పరిశుభ్రత, వ్యక్తిగత బాధ్యత, సామాజిక సేవ యొక్క ప్రాధాన్యతను తెలియజేశారు. పోలీను అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ నిర్వహిస్తున్న సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా కేవలం పోలీసు సేవలకే పరిమితం కాకుండా, సమాజహితం, ప్రజా సంక్షేమం, సామాజిక బాధ్యత వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ లక్ష్మీనారాయణ, డిఎస్పీలు రవీందర్, శ్రీనివాస్ నాయుడు, సురేష్, సీఐలు హనుమంత్ నాయక్, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, చంద్రబాబు,ఆర్ఐ శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, రూరల్ ఎస్ఎచ్ఓ అనిల్, మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి, గ్రంథాలయ చైర్మన్ అవైస్ చిస్తి తదితరులు పాల్గొన్నారు.

గాంధీ చౌరస్తాలో సైబర్ భద్రతపై అవగాహన ఫ్లాష్ ర్యాలీ

"పాజ్.. థింక్.. వెరిఫై"..సైబర్ మోసాల నుంచి రక్షణకు అప్రమత్తతే ఆయుధం: పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

సైబర్ సెక్యూరిటీ అవేర్‌నెస్ నెల ముగింపు సందర్భంగా మోటైల్ ఫ్లాష్ ర్యాలీ


జననినాదం,గోదావరిఖని30: సైబర్ నేరాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడంతో పాటు,ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలనే లక్ష్యంతో రామగుండం పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో గోదావరిఖని గాంధీ చౌరస్తాలో శుక్రవారం రాత్రి సైబర్ భద్రతా అవగాహన మోటైల్ ఫ్లాష్ ర్యాలీ నిర్వహించారు. అక్టోబర్ నెలను సైబర్ సెక్యూరిటీ అవేర్‌నెస్ నెలగా నిర్వహించిన కార్యక్రమాల ముగింపులో భాగంగా గోదావరిఖని పోలీసుల ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు.ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వినూత్న రీతిలో తెలియజేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం.

"సైబర్ సెక్యూరిటీ ఫ్లాష్ -- పాజ్ ఫర్ సేఫ్టీ"

"సైబర్ సెక్యూరిటీ ఫ్లాష్ -- పాజ్ ఫర్ సేఫ్టీ" అనే సందేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముఖ్య అతిథిగా హాజరై ర్యాలీని ప్రారంభించారు.ర్యాలీలో పాల్గొన్న పోలీసులు,సిబ్బంది మరియు ఇతరులు తమ మొటైల్ ఫోన్‌ల ఫ్లాష్‌లైట్లను ఆన్ చేసి,సైబర్ భద్రతపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ కార్యక్రమాన్ని వినూత్నంగా నిర్వహించారు.

"పాజ్.. థింక్.. వెరిఫై" పాటించాలి

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ.. సైబర్ నేరాల నుంచి రక్షణ పొందేందుకు ప్రతి



ఒక్కరూ "పాజ్.. థింక్.. వెరిఫై" అనే మూడు సూత్రాలను పాటించాలని సూచించారు.అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్,మెసేజ్‌లు, ఈ-మెయిల్స్, లింకులు,సోషల్ మీడియా సందేశాలు లేదా ఆన్‌లైన్ ఆఫర్లకు వెంటనే స్పందించకుండా ముందుగా ఆగి ఆలోచించి,వాటి నిజానిజాలను నిర్ధారించుకున్న తర్వాతే స్పందించాలని తెలిపారు.సైబర్ ప్రపంచంలో మనకు కనిపించేది చాలా తక్కువేనని, ఒక సాధారణంగా కనిపించే లింక్ వెనుక సైబర్ నేరగాళ్ల పక్కా ప్రణాళిక దాగి ఉండవచ్చని హెచ్చరించారు. ఒక్కసారి అనుమానాస్పద లింక్‌పై క్లిక్ చేయడం ద్వారా బ్యాంకు ఖాతాల్లోని డబ్బుతో పాటు ఆధార్ వివరాలు,వ్యక్తిగత సమాచారం, బ్యాంకింగ్ వివరాలు, ఆరోగ్యానికి సంబంధించిన సున్నితమైన సమాచారం కూడా నేరగాళ్ల చేతుల్లోకి వెళ్లే ప్రమాదం ఉందని తెలిపారు.తెలియని లింకులు, యాప్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలి.తెలియని వ్యక్తులు పంపించే లింకులు, సందేశాలు,ఫ= కోడ్‌లు లేదా అనుమానాస్పద ఫైళ్లను ఓపెన్ చేయవద్దని సీపీ సూచించారు. అధికారిక వెబ్‌సైట్లు, విశ్వసనీయమైన యాప్‌లను మాత్రమే ఉపయోగించాలని తెలిపారు. ఏదైనా లింక్ లేదా ఆఫర్ ఆకర్షణీయంగా కనిపించినప్పటికీ, వెంటనే స్పందించకుండా దాని నిజానిజాలను అధికారిక మార్గాల ద్వారా నిర్ధారించుకోవాలని సూచించారు.ఓటీపీ, పాస్‌వర్డ్, బ్యాంకు ఖాతా వివరాలు,ఆధార్ వివరాలు వంటి వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ వెల్లడించకూడదని స్పష్టం చేశారు.బ్యాంకులు, ప్రభుత్వ సంస్థలు వినియోగదారుల నుంచి ఓటీపీలు లేదా వ్యక్తిగత బ్యాంకింగ్ వివరాలు ఫోన్ ద్వారా అడగవని తెలిపారు.అలాంటి కాల్స్ లేదా సందేశాలు వస్తే అవి మోసపూరితమైనవిగా భావించి అప్రమత్తంగా వ్యవహరించాలని హెచ్చరించారు. పెట్టుబడి మోసాలు, డిజిటల్ అరెస్ట్‌లపై అప్రమత్తత అవసరంప్రస్తుతం సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేసేందుకు అనేక కొత్త పద్ధతులను ఉపయోగిస్తున్నారని సీపీ తెలిపారు. ముఖ్యంగా నకిలీ పెట్టుబడి పథకాలు, ఓటీపీ మోసాలు, పార్ట్‌టైమ్ మోసాలు, డిజిటల్ అరెస్ట్, నకిలీ కస్టమర్ కేర్, ఉద్యోగాల పేరుతో మోసాలు,సోషల్ మీడియా ఆధారిత మోసాలు వంటి వాటిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యధిక లాభాలు వస్తాయని,తక్కువ సమయంలో డబ్బు రెట్టింపు అవుతుందని చెప్పే ఆన్‌లైన్ పెట్టుబడి పథకాల పట్ల ప్రత్యేక జాగ్రత్త వహించాలని తెలిపారు.తెలియని వ్యక్తుల సూచనలతో ఎలాంటి పెట్టుబడులు పెట్టవద్దని,పెట్టుబడి పెట్టే ముందు సంస్థ, వెబ్‌సైట్,యాప్ విశ్వసనీయతను అధికారిక వనరుల ద్వారా నిర్ధారించుకోవాలని సూచించారు.అదేవిధంగా పోలీసులు,సీబీఐ, కస్టమ్స్,ఇతర ప్రభుత్వ అధికారుల పేర్లతో భయపెట్టి వీడియో కాల్స్ ద్వారా డబ్బులు డిమాండ్ చేసే డిజిటల్ అరెస్ట్ మోసాలకు ఎవరూ భయపడవద్దని సీపీ సూచించారు. నిజమైన ప్రభుత్వ అధికారులు ఫోన్ లేదా వీడియో కాల్ ద్వారా ఎవరినీ డిజిటల్ అరెస్ట్ చేయరని తెలిపారు.

యువత కుటుంబ సభ్యులకు కూడా అవగాహన కల్పించాలి

యువత సైబర్ భద్రతపై అవగాహన పెంపొందించుకోవడంతో పాటు తమ కుటుంబ సభ్యులకు, ముఖ్యంగా తల్లిదండ్రులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని సీపీ సూచించారు. వృద్ధులు,సాంకేతిక పరిజ్ఞానంపై పరిమిత అవగాహన ఉన్నవారు సైబర్ నేరగాళ్ల లక్ష్యంగా మారే అవకాశం ఉన్నందున, కుటుంబ సభ్యులు వారికి అవసరమైన సహకారం అందించాలని తెలిపారు.సోషల్ మీడియాను ఉపయోగించేటప్పుడు వ్యక్తిగత సమాచారాన్ని బహిరంగంగా పంచుకోవద్దని సూచించారు.

మోసానికి గురైతే వెంటనే 1930కు సమాచారం ఇవ్వాలి

ఎవరైనా సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930కు ఫోన్ చేయాలని సీపీ సూచించారు.అలాగే సమీపంలోని సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించి పూర్తి వివరాలు అందించాలని తెలిపారు.మోసం జరిగిన వెంటనే ఫిర్యాదు చేస్తే,ముఖ్యంగా ఆర్థిక మోసాల విషయంలో లావాదేవీలను నిలిపివేయడానికి మరియు బాధితుడి డబ్బును తిరిగి పొందేందుకు చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.ప్రజల సైబర్ భద్రతకు రామగుండం పోలీస్ కమిషనరేట్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని,ప్రజలు ఎలాంటి సైబర్ మోసం జరిగినా భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని సీపీ తెలిపారు. "అప్రమత్తతే సైబర్ నేరాల నుంచి రక్షణ" అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఏసీపీ రంగారెడ్డి, గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రామగుండం సీఐ కృష్ణకుమార్, రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వరరావు, సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ ఎన్.శ్రీనివాస్, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ రాణా ప్రతాప్,ఎస్ఐ రాజశేఖర్, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఎస్ఐలు,పోలీస్ సిబ్బంది,యువత మరియు ప్రజలు పాల్గొన్నారు.

Printed, Published and Ownedby **JADAV ROHIDAS,** and Printed at RATNA GRAPHICS Printing press (Name&Adress) 2-3-703/7,Tirumalanagar colony,amberpet,policeline,Hyderabad,Telangana-500013 Published from H.No 12-27 Village;FatkalMangi,Mandal;Lingapur, Kumrambheem Asifabad, Adilabad,Mancherial,TELANGANA-504293. **Editor: JADAV ROHIDAS.RNI NO:TGTEL/25/A0870, Email: jananinadam@gmail.com**.Phone no:9550100197